## పవిత్ర ఖుర్‌ఆన్ బోధనలు

وَلَقَدۡ صَرَّفۡنَا لِلنَّاسِ
فِیۡ ہٰذَا الۡقُرۡاٰنِ مِنۡ کُلِّ مَثَلٍ ۫
فَاَبٰۤی اَکۡثَرُ النَّاسِ اِلَّا کُفُوۡرًا
(بنی اسرائیل:90)

**అనువాదం: ఈ ఖుర్‌ఆన్ నందు లోకుల కొరకు మేము నిదర్శనములను త్రిప్పి త్రిప్పి వివరించి యున్నాము. అయినను పలువురు కేవలము కృతఘ్నత తెలుపుచు నిరాకరించిరి.**

**(బనీ ఇస్రాయీల్: 90)**


بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly **BADAR**
**Qadian**

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్
**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

సంపుటి: **8**
సంచిక : **42**
వార్షిక చందా 600/-రూ॥

www.akhbarbadrqadian.in

**19 అక్టోబర్ 2023 క్రీ, శ. 03 రబీఉస్సాని 1445 హి,ఖ. 19 ఇఖా 1402 హి, శ.**


## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰهُمَّ اَيِّدْ اِمَامَنَا بِرُوحِ الْقُدُسِ
وَبَارِكْ لَنَا فِي عُمْرِهٖ وَاَمْرِهٖ

**ఇషారాతే ఫరీధి అను పుస్తకములో ఖ్వాజ గులాం ఫరీధి గారు అనేక చోట్ల నా సత్యతను గూర్చి ప్రస్తావించిరి. సాధు సంపన్నులు బాహ్య తగాదాలలో తక్కువ శ్రద్ధను చూపెదరు. అల్లాహ్ తాలా నుండి సత్య స్వప్నాల ద్వారా, సువార్త వాణుల ద్వారా, దివ్య దృష్టి ద్వారా తెలువబడే విషయాలను మాత్రమే వారు విశ్వసించెదరు.**

## సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ మరియు మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఉపదేశాలు.

నవాబ్ బహోల్ పూర్‌కు చెందిన సాధువు ఖ్వాజ గులాం ఫరీద్ గారు నా సత్య నిదర్శనమును గూర్చి ఒక సత్య స్వప్నమును చూసిరి, ఆ స్వప్నం ఆధారముగా అల్లాహ్ తాలా వారి హృదయంలో నా అభిమానంను నింపిరి. అందుకే ఖ్వాజా గారి సంభాషణలతో కూడిన ఇషారాతే ఫరీధి అను పుస్తకములో ఖ్వాజా గులాం ఫరీధి గారు అనేక చోట్ల నా సత్యతను గూర్చి ప్రస్తావించిరి. సాధు సంపన్నులు బాహ్య తగాదాలలో తక్కువ శ్రద్ధను చూపెదరు. అల్లాహ్ తాలా నుండి సత్య స్వప్నాల ద్వారా, సువార్త వాణుల ద్వారా, దివ్య దృష్టి ద్వారా తెలుపబడే విషయాలను మాత్రమే వారు విశ్వసించెదరు. మొత్తానికి గులాం ఫరీద్ గారు దివ్య జ్ఞానం గల వారి వలె ఎంతో పవిత్రులు, అందుకే అల్లాహ్ తాలా వారిపై నా సత్యాన్ని బహిర్గత పర్చినాడు. ఎందరో మౌల్వీలు వారి వద్దకు చేరుకొని వారిని నాకు వ్యతిరేకులను చేయాలని ఎన్నో విధాలుగా ప్రయత్నించారు. ఈ విషయాన్ని వారే స్వయముగా తమ పుస్తకములో పొందు పర్చినారు. అంతేగాక కొందరు ఘజన్వి వశంస్థుల వారి లేఖలు కూడా ఖ్వాజా గారికి అందినాయి, అయినా కూడ వారు ఎవరిని పట్టించుకోలేదు. పైగా అట్టి నామ మాత్రపు మౌల్వీలకు ఎంత గాటుగా సమాధానం ఇచ్చిరనగా, వారు తిరిగి సమాధానం చెప్పుటకు నోరు కూడా మెదపలేక పోయిరి. చివరికి వారు అల్లాహ్ తాలా కృపవలన సత్య సాక్షుల వలె తమ తనువు చాలించిరి. వారు నాకు వ్రాసిన లేఖల ద్వారా కూడ వారి హృదయంలో అల్లాహ్ తాలా నాపై ఎంతటి ప్రేమను కల్పించినాడో మరియు తన అనుగ్రహంతో ఎంతటి విజ్ఞానాన్ని నా గూర్చి వారికి తెలియ పర్చినాడో కూడ తెలుస్తుంది. ఖ్వాజా గారు తమ పుస్తకము ఇషారాతే ఫరీదిలో వ్యతిరేకుల ప్రశ్నలన్నింటికి కూడ ఎంతో క్లుప్తముగా అనేక చోట్ల సమాధానం ఇచ్చిరి. అందులో ఒక ప్రశ్నను ఉదా॥గా వ్రాస్తున్నాను. ఒకరు ఖ్వాజా గారిని ఆథమ్ నిర్ధేశిత సమయం తరువాత మరిణించెను కదా! అని వారి సన్నిదికి లేఖ వ్రాయగా, ఖ్వాజా గారు నా నామమును ప్రస్తావిస్తూ , ఇందులో ఆరోపణకు అవకాశం ఎక్కడ ఉన్నది. ఆథమ్ వారి ప్రయత్నముల వలనే మరిణించెను. అనగా వారి శ్రద్ధ, వారి పట్టుదలయే ఆథమ్‌ను అంతం చేసినది. + మరొకరు వారితో మహ్ది మౌవూద్‌ను గూర్చి హదీసులో పేర్కొనబడిన చిహ్నాలన్నియు వారిలో పూర్తి గావించబడనప్పుడు మేము వారిని మహ్ది మౌవూద్ అని ఎలా విశ్వాసించాలని నా గూర్చి ప్రశ్నించగా, వారు ఆ వ్యక్తి మాటలకు కోపోద్రిక్తులై ఇట్లు సమాధానం ఇచ్చిరి: పేర్కొనబడిన చిహ్నాలన్నియు మరియు ప్రజలు ముందు నుండే ఊహించుకున్న ఊహా గానాలన్నియు ఏ ప్రవక్తలోనైనా, ఏ సందేశహరుని లోనైనా కనిపించినట్లు ఆధారాలు చూపగలవా?, ఒకవేళ అక్షరం అక్షరం బహిర్గతమైనచో ప్రజలలో కొందరు అవిశ్వాసులుగా, కొందరు విశ్వాసులుగా ఎందుకు మిగిలిపోతారు. అల్లాహ్ సాంప్రదాయం ప్రకారం రాబోవు ప్రవక్తను గూర్చి చేసిన భవిష్యవాణులు , సూచించిన చిహ్నములన్నియు అక్షరం పొల్లు పోకుండా ఎన్నడు బహిర్గతముగా పూర్తి గావించబడలేదు. కొన్ని చోట్ల సంజ్ఞలతో కూడుకొని యుండును, మరికొన్ని చోట్ల మనం అర్థం చేసుకొనడంలో పొరపాటు జరుగును. మరి కొన్ని చోట్ల పూర్వపు విషయాలలో మార్పులు జరుగుచుండును. అందుకే నిష్టా పరత యొక్క విశిష్టత ఏమిటనగా వారి హక్కులో పూర్తి గావించబడిన అంశాల ద్వారా ప్రయోజనం పొందవలెను. అవసరమును, సమయమును తప్పక గుర్తించవలెను. ఒకవేళ మన కల్పనలకు అనుకూలముగా భవిష్యవాణులన్నియు బహిర్గతముగానే పూర్తి గావించబడటం అని వార్యమైనచో మనము ప్రక్తలందరిని వదలివేయ వలసి వచ్చును. చివరకు దాని ఫలితము పొందలేక పోవడం, అవిశ్వాసులుగానే మిగిలిపోవుదుము. ఎందుకనగా ఏ ప్రవక్త ద్వారా కూడ వారి రాకను గూర్చి చేసిన భవిష్యవాణులు వారి పక్షంలో బహిర్గతముగా పూర్తి కాలేదు. కొన్ని భవిష్యవాణులు బహిర్గతంగా పూర్తి కాలేదు. యూదులు కూడ గతంలో ప్రథమ మసీహ్‌ను గూర్చి అనగా ఏసు క్రీస్తును గూర్చి ఇల్యాస్ ప్రవక్త మరల భూమిపైకి అవతరించిన తరువాతనే అవతరించునని విశ్వసించేవారు. కాని ఇల్యాస్ ప్రవక్త మరల భూమిపైన అతరించినాడా?, అంతేగాకా రాబోవు ప్రవక్తల నాయకుడు (ఖాతముల్ అన్బియా) ఇస్రాయిల్ సంతతిలోనే అవతరించునని యూదులు వాదనలు చేసేవారు, ఏంటి వారు ఇస్రాయల్ సమాజంలోనే జన్మించినారా?. యూదుల విశ్వాసం ప్రకారం ఈ విషయంలో ప్రవక్తలందరి ఏకాభిప్రాయమును కల్గి యున్నా కూడా ఖాతముల్ అన్బియా ఇస్రాయిల్ సమాజంలో అవతరించలేదు కదా!. అలాంటప్పుడు మహ్ది మౌవూద్ ఫాతిమ(ర)గారి వంశంలో గాకుండా, లేదా అబ్బాసి వంశంలో గాకుండా అవతరించినంత మాత్రమున ఇందులో ఆశ్చర్యపడ వలసిన అవసరం ఏమి యున్నది?. దేవుని భవిష్యవాణిలో ఎన్నో షరతులు గుప్తమై యుండును. మరియు పరీక్షించబడుట కూడ అనివార్యమై యుండును. +

అందుకే యూదులు తమ ఆలోచనలపైనే పట్టు బిగించి యుండడం వలన విశ్వాసంను పొందలేక పోయారు. కావున ముస్లింలు ఈ సంఘటణ ద్వార గుణపాఠం నేర్చుకోవాలి. ఎందుకనగా స్వచ్ఛమైన హదీసులలో చివరి కాలంలో కొందరు ముస్లింలు యూదులను అనుసరించెదరని గలదు. అనగా యూదుల అలవాట్లను అలవర్చుకొందురు. వారి నడవడికను అనుసరించెదరు. ఒకవేళ ఎవరేని యూదుడు తమ తల్లితో వ్యభిచరించినచో ముస్లింలలో కూడ అలాంటి వారు ఉండెదరని వ్రాయబడి యున్నది. ఇది ఎంతటి భయంకరమైన స్థానమో ఒక్కసారి ఆలోచించండి. అధిక యూదులు ఇందువలనే హజ్రత్ ఈసా మరియు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను స్వీకరించకుండా మిగిలి పోయారు. అంతేగాకా వారి పక్షములో ఎప్పటి వరకైతే భవిష్యవాణులు మరియు నిదర్శనములు అన్నియు అక్షర అక్షరం పూర్తి గావింపబడవో అప్పటి వరకు వారిని విశ్వసించడం వారి దృష్టిలో సబబు కాదని భావించిరి. చివరికి వారు అవిశ్వాసపు గుంతలో పడిపోయారు. నేటికి వారు ముందుగా ఇల్యాస్ అవతరించును. ఆ తరువాత మసీహ్ , మరల ఖాతమున్నభియ్యీన్ ఇస్రాయిల్ సంతతిలో అవతరించును అనే విషయంపైనే మొండివైఖరి ప్రదర్శిస్తూ ఉన్నారు. మొత్తానికి ఖ్వాజా గులాం ఫరీద్ గారికి అల్లాహ్ తాలా ఒకే చూపులో సత్యుడిని, అసత్యుడిని గుర్తించే ఆధ్యాత్మిక తేజస్సును సమకూర్చినాడు, అల్లాహ్ తాలా వారిపై తన కరుణను ఎల్లప్పుడు కురిపించును గాకా!, తన సన్నిధిలో స్థానమును సమకూర్చును గాకా!. ( ఆమీన్).

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

### దరూద్ ప్రాముఖ్యత

అబూహురైర (ర) ఇలా ఉల్లేఖించిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చిరి: మీలో ఏ వ్యక్తి అయినా నాపై సలాంను పంపినచో దానికి బదులిచ్చుటకు అల్లాహ్ తాలా నా ఆత్మను తిరిగి పంపించును. ఫలితముగా నేను సలాంకు సమాధానం ఇచ్చెదను. (అనగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై సలాంను పంపినచో ఆ సలాంకు ప్రతిఫలం ఏమి లభించుననగా హుజూర్ (స) స్వయముగా సలాంకు సమాధానం ఇచ్చుటకు వచ్చినంత ప్రతిఫలం లభించును)

**(అబూదావూద్, కితాబుల్ మనాసిక్, బాబ్ జియారతుల్ ఖుబూర్)**

హజ్రత్ క ఆబ్ (ర) ఇలా ఉల్లేఖించిరి, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మా మధ్యలో కూర్చోని ఉండగా మేము ఓ దైవ ప్రవక్తా! మీకు ఏ విధముగా సలాంలు చేయువలనో ఆ విధానం మాకు తెలియును, కాని మీ వరకు దరూద్ ఏ విధముగా చేరవేయువలనో మాకు తెలియదని ప్రశ్నించితిమి. అందుకు వారు (స) మీరు నాపై ఈ విధముగా దురూద్ పంపుమని తెల్పిరి. ఓ మా అల్లాహ్! నీవు ముహమ్మద్‌పై, ముహమ్మద్ సంతానంపై దురూద్ పంపుము. ఏ విధముగానైతే నీవు ఇబ్రాహీం మరియు ఇబ్రాహీం సంతానంపై దురూద్ పంపినావో. ఓ మా అల్లాహ్! నీవు ముహమ్మద్ పై, ముహమ్మద్ సంతానంపై శుభములను పంపుము. ఏ విధముగానైతే నీవు ఇబ్రాహీం మరియు ఇబ్రాహీం సంతానంపై శుభములను పంపినావో. నీవు స్తోత్రములు గలవాడవు, గొప్ప వంతుడవు.

**( ముస్లిం కితాబు స్వాలాత్, బాబ్ స్వాలాత్ అలన్నబి, బుఖారి)**


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

لَا اِلٰهَ اِلَّا اللهُ مُحَمَّدٌ رَّسُوْلُ اللهِ

(4వ భాగం)

"مجھ کو کافر کہہ کے اپنے کفر پر کرتے ہیں مہر
یہ تو ہے سب شکل ان کی ہم تو ہیں آئینہ دار"

(منظوم کلام حضرت مرزا غلام احمد قادیانی مسیح موعود و مہدی معہود علیہ السلام)

## అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌పై హైదరాబాద్ మున్సిఫ్ పత్రిక చేసిన ఆరోపణలకు సమాధానాలు.

**(గత సంచిక తరువాత)**

మానవుడు ఎన్నడు మాదవుడు కాలేడని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం లిఖిత మరియు వివేక పూరిత బలమైన ఆధారాలతో నిరూపించారు. ఆంగ్లేయుల భగవంతుని నిస్సహాయతను, అసమర్థతను ఎంతటి గొప్ప పదాలతో ప్రస్తావించారో చూడండి. ఇలాంటి వ్యక్తిని ఆంగ్లేయులు తమ స్వప్రయోజనాల కోసం నిలబెట్టగలరా?. వారు (అ) ఇలా తెలిపారు:

"మహాశయులారా! ఫాద్రీలు కూడ తమ భగవంతున్ని సర్వశక్తిమంతుడని విశ్వసించడంలేదు. ఎందుకనగా వారి భగవంతుడు తన వ్యతిరేకులచేత హింసించ బడుతాడు, జైలుకు పంపబడ్డాడు, కొరడాతో దెబ్బలు తిన్నాడు, సిలువను ఎక్కాడు. ఒకవేళ అతడు సర్వశక్తివంతుడైనచో భగవంతుడైనందున ఇలాంటి అవమానాలను భరించేవాడుకాదు. అంతేగాకా ఒకవేళ అతడు సర్వశక్తివంతుడైనచో తన దాసులకు మోక్షం కల్పించడం కోసం స్వయముగానే తానే మరణించాలని, ఫలితముగా దానులు విముక్తిని పొందుతారని సూచించుకోవలసిన అవసరమేమున్నది?.భగవంతుడని చెప్పుకునే వ్యక్తి మూడు రోజులు మృతుడిగానే ఉన్నచో ఇక అతని శక్తిసామర్థ్యములను గూర్చి చెప్పుకోవడంను మించిన సిగ్గుచేటు మరొకటి ఉంటుందా?. వారి భగవంతుడు మూడు రోజులు మరణించి ఉన్నప్పటికి అతని భక్తులు మాత్రం మూడు రోజులు భగవంతుడు లేకుండా జీవించి ఉండడం ఇంకా ఆశ్చర్యకరమైన విషయం. "

**(చష్మయే మసీహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 20, పుట 371)**

వారు (అ) క్రైస్తవుల త్రిఏక సిద్ధాంతాన్ని కూడ లిఖిత మరియు వివేక పూరిత ఆధారాలతో రద్దుచేసి చూపారు. అంతేగాకా అనుక్షణం, అన్ని వేళల వారి మతపరమైన సిద్ధాంతాలను, అభిమతాలను కూకటి వ్రేళ్లతో సహా పెకిలించుటకు ఎల్లప్పుడు సిద్ధముగా ఉండే ఇలాంటి వ్యక్తిని ఆంగ్లేయులు తమ స్వప్రయోజనాల కోసం నిలబెట్టగలరా?. వారి త్రిఏక సిద్ధాంతాన్ని వారు (అ) ఎంతటి బలమైన ఆధారాలతో రద్దుచేసి చూపారో చూడండి!.

"త్రిఏక సిద్ధాంతాన్ని ఖుర్ఆన్ షరీఫ్‌తో పాటు తౌరాత్‌కూడ ఖండిస్తున్నాయి. ఎందుకనగా మూసా(అ)కు ఇవ్వబడిన తౌరాత్‌లో ఈ త్రిఏక సిద్ధాంతాన్ని గూర్చిన ఎలాంటి ప్రస్తావన లేదు. సూచన ప్రాయంగా కూడ ఆనవాళ్ళు లేవు. ఒకవేళ తౌరాత్‌లో కూడ ఆయా భగవంతుల గూర్చిన బోధనలు ఉన్నచో యూదులు ఆయా బోధనలను ఎన్నటికి మర్చిపోయేవారు కాదు. అలా మర్చిపోవడం అసాధ్యం. ......ఈ విషయంలో నేనే స్వయముగా ప్రయత్నిస్తూ తౌరాత్‌లో భగవంతున్ని గూర్చి మీకు ఎలాంటి బోధనలు బోధించబడ్డాయి? త్రిఏక సిద్ధాంతాను గూర్చి బోధించబడిందా? లేక మరొ రకమైన బోధనలు బోధించబడ్డాయా? అని కొంతమంది యూదులను ప్రమాణపూర్తిగా అడిగాను. అందుకు ఆ యూదులు నాకు సమాధానంగా లేఖలు వ్రాసారు. ఆ లేఖలు నేటికి నా వద్ద సురక్షితముగా ఉన్నాయి. ఆ లేఖలలో పేర్కొన్న విషయమేమనగా, తౌరాత్‌లో త్రిఏక సిద్ధాంతాను గూర్చిన ఆనవాళ్ళు సూచన ప్రాయంగా కూడ లేదు. నిజానికి భగవంతున్ని గూర్చి ఖుర్ఆన్‌లో బోధించబడిన విషయాలే తౌరాత్‌లో బోధించబడ్డాయి అని పేర్కొన్నారు. కావున తమ సిద్ధాంతాలను గ్రుడ్డిగా నమ్మే జాతిపై ఎంతటి విచారకరం. కావున ఇలాంటి బోధనలు ఖుర్ఆన్‌లో షరీఫ్‌లో లేవు. నిజం చెప్పాలంటే త్రిఏక సిద్ధాంతాను గూర్చిన బోధనలు ఇంజీల్‌లలో కూడ లేవు. "

**(చష్మయే మసీహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 20, పుట 373)**

హుజూర్ (అ) ఫాద్రీలను ఈ కాలపు దజ్జాల్‌గా నిరూపించారు. ఈ దజ్జాల్ వెలుగులోకి వస్తుందని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి చేశారు. అంతేగాకా దాని వలన ఇస్లాంకు నష్టం వాటిల్లుతుందని కాని మసీహ్ మౌవూద్ (అ) దుఆల వలన ఆ దజ్జాల్ అంతమవుతుందని కూడ తెలిపారు. అలాంటప్పుడు ఆంగ్లేయులు మసీహ్ మౌవూద్ (అ)ను ఏ విధముగా తమతో కలుపుకుంటారు?. కావునా ఆంగ్లేయులే హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాంను నిలబెట్టారు అనే ఆరోపణ ఎంతటి అర్థ రహితమైనదో చూడండి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు:

"నిఘంటువు ప్రకారంగా చూసినచో దజ్జాల్ అనగా అసత్య వర్గీయులు అని అర్థం. వీరు అసత్యాలను సత్యాలతో కలిపివేస్తారు. ప్రజలను తప్పుద్రోవ పట్టించుటకు మోసం మరియు కుట్రలకు పాల్పడుతారు. ఇప్పుడు నేను వాగ్దానం చేసి ప్రస్తావించు విషయమేమనగా, ముస్లింకు చెందిన హదీస్ కథనము ప్రకారంగా చూసినచో నేను ఇప్పుడు చెప్పినట్లుగా ఒకవేళ మనం హజ్రత్ ఆదమ్ అలైహిస్సలాం జన్మించిన కాలం నుండి నేటి వరకు మన ముందున్న మనకు అందుబాటులో ఉన్నటువంటి లిఖిత పత్రాలను పరిశీలించి చూసినచో ప్రపంచంలోని మోసం చేయడమే తమ వృత్తిగా ఎంచుకున్న వారందరి కంటే నేటి కాలపు ఫాద్రీల మోసాలకు సాటి లభించదు. "

**(ఇజాలే అవ్‌హామ్, రూహాని ఖజాయిన్ సంపుటి 3, పుట 362)**

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు: దజ్జాల్‌లు గతంలో గతించి పోయాయి. బహుశా రాబోవు కాలంలో మరల వెలుగులోకి రావచ్చును. కాని దేవుని దృష్టిలో అత్యంత ఘోరమైన దజ్జాల్ మరియు ఆకాశమే ముక్కలు చెక్కలై పోవునట్లుగా మోసం, కపటంకు పాల్పడునట్టి ఆ దజ్జాల్ మాత్రం **మట్టి ముద్దను దేవున్ని** చేసిన ఈ మోసపూరీత వర్గీయులే." **(అంజామే ఆథమ్, రూహాని ఖజాయిన్, 11, పుట 46)**

తమ ఫాద్రీల నోటిని మూసివేయించిన ఇలాంటి వ్యక్తిని ఆంగ్లేయులు తమ మిత్రునిగా చేసుకుంటారా? అని మేము చాలా గౌరవముగా ప్రశిస్తున్నాము. బప్తిస్మం తీసుకున్నటు వంటి ఈ దేశ ఫాద్రీ అయినా పరదేశ ఫాద్రీ అయినా ఎవ్వరు కూడ వారి ముందు నోరు తెరిచేవారు కాదు. వారి ఫాద్రీల నోరి మూయించిన మరియు వారి జీవితాలనే తలక్రిందులు చేసిన ఇలాంటి వ్యక్తితో ఆంగ్లేయులు ప్రవక్తుత్వ ప్రకటన చేయించారని అనడం ఎంతటి హస్యస్పదం. సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఎలా ఫాద్రీలకు ఇస్లాం సందేశాన్ని అందించారు?, ఎలా వారికి చాలెంజ్‌లపై చాలెంజ్‌లు ఇచ్చారు?, పదే పదే ఎలా వారిని వాగ్వివాధానికి ఆహ్వానించారు?, వారిని ఎలా రెచ్చగొట్టారు? అనే ఆంశాలకు చెందిన ఒక చిన్న ఘటనను మీముందు ప్రస్తావించుతాను. వారు (అ) ఇలా తెలిపారు.

ఈ భవదీయుడి సత్యనిదర్శనంనకు చెందిన 4వ సంకేతము ఏమిటనగా, దైవవాణుల శుభములతో పోటి పడుటకు అన్యమతస్థులకు ఈ భవదీయుడు 12 వేల వరకు లేఖలు మరియు ప్రకటనలను పంపించాడు. ప్రత్యేకించి యూరప్, ఆమెరికా, భారతదేశానికి చెందిన ప్రముఖ ఫాద్రీలందరికి రిజిష్టర్ పోస్ట్ ద్వారా పంపించాను. కాని అందరిని సత్యభయం వణికించింది."

**(ఆయినా కమాలాతే ఇస్లాం, రూహాని ఖజాయిన్‌సంపుటి 5, పుట 347)**

" సుమారు 16 వేల మంది ప్రజలకు అనగా భారతదేశం, ఇంగ్లాండ్, జర్మనీ, ఫ్రాన్స్, రష్యా, ఈజిప్ట్‌లలో ఉన్నటు వంటి పండితులు, యూదుల విద్వాంసులు, జోతిష్యవేత్తలకు, క్రైస్తవుల ఫాద్రీలకు, ఖసీసీలకు, మరియు బిషప్‌లకు చెందిన వారందరికి లేఖలను రిజిష్టర్ ద్వారా పంపించాను. ఆ లేఖలలో ప్రపంచంలో ఇస్లాం ధర్మమే సత్యమైనది. మిగిలిన ధర్మాలన్ని వాటి సత్యత, వాస్తవికతల నుండి దూరమై పోయాయి. ఈ విషయంలో ఎవరికైన ఎలాంటి అనుమానం ఉన్నా కూడ వారు మాతో వాధించు పోటికి రండి. అదే విధముగా ఒక సంవత్సరము వరకు మా వద్ద ఉండి ఇస్లాం ధర్మపు సత్య నిదర్శనాలను తిలకించండి. ఒకవేళ మేము ఈ నిదర్శనాలను చూపించడంలో విఫలమైనచో నష్టపరిహారముగా ప్రతి నెల 200 రూపాయల చొప్పున సంవత్సరం మొత్తం నగదును పొందవచ్చును. ఒకవేళ చూపించినచో మేము వారి నుండి ఏమి ఆశించకుండా కేవలం ఇస్లాంను స్వీకరించుమని మాత్రమే కోరుచున్నాము. ఒకవేళ ఇంకా నమ్మకం కుదరనిచో ఆ నగదును మీరు ఏ బ్యాంక్‌లోనైన జమా చేయించుకోవచ్చును అని వ్రాసాను. కాని ఏ ఒక్కరు కూడ ఇటు వైపు శ్రద్ధను చూపలేదు."

**(షహాదతుల్ ఖుర్ఆన్, రూహాని ఖజాయిన్ సంపుటి 6, పుట 369)**

అల్లాహ్ తాలా నాకు దైవభీతి ప్రభావ శక్తిని అనుగ్రహించాడు. ఏ ఫాద్రీకూడ నాతో పోటికి ముందుకురాలేదు. నాటి కాలంలో ఆ ఫాద్రీలు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎలాంటి మహాత్యమును చూపించలేదు, ఖుర్ఆన్ షరీఫ్‌లో ఎలాంటి భవిష్యవాణి లేదు అని వీధులలోగట్టిగా అరుస్తూ తిరిగేవారు. కాని నేడు అల్లాహ్ తాలా వారిలో ఎంతటి భయాన్ని కల్గించాడనగా వారి ఇటువైపు చూడడమే లేదు. (10వ పేజిలో చదవండి)

# జుమా ప్రసంగము

జమాఅత్ పైన కురుస్తున్న అల్లాహ్ తాలా అనుగ్రహాలు మరియు వాటి పెరుగుదలను గూర్చి ప్రస్తావించుతూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఒకచోట ఇలా తెలిపారు. " మన వ్యతిరేకులు రాత్రింభవళ్ళు కష్టపడి ఇంతగా తిరస్కరించిన, వ్యతిరేకించిన ఈ జమాఅత్ అభివృద్ధి చెందుతూనే ఉన్నది. కావున దీనిని కూడ అల్లాహ్ యొక్క అద్భుతముగానే చెప్పవచ్చును.'

మొత్తానికి వారు (అ) గారి ఆ వాక్యములు పూర్తి అయ్యే దృశ్యాలను మనం ప్రతిరోజు చూస్తూనే ఉన్నాము. శత్రువులు వ్యక్తిగతంగా ప్రయత్నించారు, కూటమిగా ఏకమై, బాహ్యముగా ఐక్యతతో జమాఅత్‌కు వ్యతిరేకముగా ప్రణాళికలను రచించుటకు ప్రయత్నించారు. కాని అల్లాహ్ తాలా " నేను నీ ప్రచారాన్ని భూమండలపు అంచుల వరకు చేరవేస్తాను"

ధన, మాన, ప్రాణలను నష్టపర్చి జమాఅత్ సభ్యులను భయాందోళనలకు గురి చేయుటకు కూడ ప్రయత్నిస్తుంటారు. కాని ఇలాంటి సంఘటణలే జమాఅత్ సభ్యుల విశ్వాసాన్ని ఇంకా పటిష్టం చేస్తుంటాయి.

పాకిస్తాన్‌లో కూడ ఒకవైపు మన మస్జిద్‌ల మినారులను కూల్చివేస్తున్నారు. మస్జిద్‌లో ఉన్నటు వంటి మెహ్‌రాబ్‌లను కూల్చివేస్తున్నారు. కాని మరొకవైపు అల్లాహ్ తాలా ఇతర ప్రాంతాలలో మనకు అందమైన మస్జిద్‌లను నిర్మించుకునే భాగ్యాన్ని కల్పిస్తున్నాడు. చాలా అధిక సంఖ్యలో అనుగ్రహిస్తున్నాడు.

అల్లాహ్ తాలా వారికి ఖుర్ఆన్ కరీంను నేర్చుకోవడానికి ఒక అహ్మదీయుడిని ఉస్తాద్‌గా ఏర్పాటు చేశాడు. ఇలాంటి చాలా సంఘటనలు గలవు. ఇది అనుకోకుండా జరిగిన ఘటన కాదు. ప్రపంచంలో ఉన్నటువంటి అనేక దేశాలలో ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. గతంలో కూడ నేను ఇలాం టి ఒక ఘటనను ప్రస్తావించాను. ఇది అల్లాహ్ తాలా యొక్క ప్రత్యేక సహాయ సహకారాలకు గొప్ప నిదర్శనం.

అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాలం జమాఅత్‌ను ఏ విధముగా అభివృద్ధి చేస్తున్నాడు, విశ్వసించువారి సంఖ్యను ఏ విధముగా పెంచుతున్నాడో చూడండి.

మొత్తానికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో అల్లాహ్ చేసిన వాగ్దానాలు నేరవేర్చిన కొన్ని ఘటనలను గూర్చి మీ ముందు ప్రస్తావించాను. ఇలాంటి ఘటనలు చాలా ఉన్నాయి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ముందే తెల్పినట్లుగా వ్యతిరేకులు తమ శక్తి సామర్థ్యంల మేరకు ప్రయత్నిస్తున్నారు. కాని మరోవైపు అల్లాహ్ తాలా ప్రపంచంలోని అన్ని దేశాలలో జమాఅత్‌ను అభివృద్ధి చేస్తున్నాడు. నూతన మార్గాలను తెరుస్తున్నాడు. ఇలాంటి పరిస్థితులలో మనం అల్లాహ్ తాలాకు కృతజ్ఞతలు తెల్పుకుంటూ మనలను మన స్థితిగతులను గూర్చి పరిశీలించుకోవాలి. తమ విశ్వాసాలను పటిష్టం చేసుకోవడానికి ప్రయత్నించాలి.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 12 మే 2023 ( 12 హిజ్రత్ 1402) హదీఖతుల్ మహ్దీ ఆల్టన్, హెంపషైర్, యు.కే లో ప్రసంగించిన జుమా ప్రసంగం.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ
أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ ۔ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔
إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔
صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

జమాఅత్ పైన కురుస్తున్న అల్లాహ్ తాలా అనుగ్రహాలు మరియు వాటి పెరుగుదలను గూర్చి ప్రస్తావించుతూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఒకచోట ఇలా తెలిపారు. " మన వ్యతిరేకులు రాత్రింభవళ్ళు కష్టపడి ఇంతగా తిరస్కరించిన, వ్యతిరేకించిన ఈ జమాఅత్ అభివృద్ధి చెందుతూనే ఉన్నది. కావున దీనిని కూడ అల్లాహ్ యొక్క అద్భుతముగానే చెప్పవచ్చును." మరల ఇలా తెలిపారు.. " ... మన శత్రువులు రాత్రింభవళ్ళు ప్రయత్నిస్తున్నారు, ప్రాణాలు పోయేలా రకరకాల ఎత్తుగడలను ఆలోచిస్తున్నారు. ఈ జమాఅత్‌ను అడ్డుకోవడానికి పూర్తి శక్తి సామర్థ్యములతో ప్రయత్నిస్తున్నారు. కాని అల్లాహ్ తాలా మన జమాఅత్‌ను అభివృద్ధి చేస్తున్నాడు. " మరల ఇలా తెలిపారు. " ఇందులోని ఆంతర్యమేమిటో మీకు తెలుసా?. ఇందులోని ఆంతర్యమేమనగా, అల్లాహ్ తాలా ఒకరిని అవతరింప జేసినప్పుడు , అతడు పూర్తిగా అల్లాహ్ తాలా వైపు నుండి వచ్చినప్పుడు అతడు ప్రతిరోజు అభివృద్ధి చెందుతుంటాడు. ప్రగతిని సాధిస్తాడు. అతని జమాఅత్ రోజు రోజుకు అభ్యున్నతి చెందుతుంది. దానిని అడ్డుకోవడానికి ప్రయత్నించేవారు రోజు రోజుకు నాశనమై పోతాడు. అవమానింపబడుతాడు. అతని వ్యతిరేకులు అతనిని తిరస్కరించు వారు అసహనంతో మరణిస్తారు." మరల ఇలా తెలిపారు. "…. అల్లాహ్ తాలా సంకల్పంను వాస్తవానికి అతని నుండి రూపొందించిన దానిని ఎవరు అడ్డుకోలేరు. ఎవరి ఎన్ని ప్రయత్నాలు చేసినా, వేలాది పన్నాగాలు పన్నినా కూడ అల్లాహ్ తాలా ప్రారంభించిన పరంపరను అతడే అభివృద్ధి పరుస్తాడు. దానిని ఎవరు కూడ ఆపలేరు. ఎందుకనగా ఒకవేళ వారి ప్రయత్నాల వలన ఆ జమాఅత్ ఎదుగుదల ఆగిపోయినచో అడ్డుకునేవారు అల్లాహ్‌పై ఆధిక్యతను సాధించారని అంగీకరించవలసి ఉంటుంది. కాని నిజానికి అల్లాహ్‌పై ఎవరు కూడ ఆధిక్యతను సాధించలేరు. "

(మల్ఫూజాత్ సంపుటి 10, పుట 24, ఎడిషన్ 1984)

మొత్తానికి వారు (అ) గారి ఆ వాక్యములు పూర్తి అయ్యే దృశ్యాలను మనం ప్రతిరోజు చూస్తూనే ఉన్నాము. శత్రువులు వ్యక్తిగతంగా ప్రయత్నించారు, కూటమిగా ఏకమై, బాహ్యముగా ఐక్యతతో జమాఅత్‌కు వ్యతిరేకముగా ప్రణాళికలను రచించుటకు ప్రయత్నించారు. కాని అల్లాహ్ తాలా " నేను నీ ప్రచారాన్ని భూమండలపు అంచుల వరకు చేరవేస్తాను" (తజ్కిర, పుట 260, ఎడిషన్ 4) అని హుజూర్ అలైహిస్సలాంతో వాగ్దానం చేశాడు. మరల ఇలా తెలిపాడు. " నేను నీ స్వచ్ఛమైన మరియు మనస్సు నిండా అభిమానంను నింపుకునే జమాఅత్‌ను అభివృద్ధి చేస్తాను. " (ఆయినా కమాలాతే ఇస్లాం, రూహానీ ఖజాయిన్ సంపుటి 5, పుట 648) పై వాగ్దానాల ప్రకారం జమాఅత్ ప్రపంచంలో విస్తరించడాన్ని మనం చూస్తూనే ఉన్నాము. ఈ పేరుగాంచిన ఉలమాలు మరియు వ్యతిరేకులు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి జమాఅత్‌ను తమ ఊదులతో అంతమొందిస్తామని వారు భావించసాగారు. కాని ఈక్రమంలో వారు అల్లాహ్ తాలాతో పోరాడుచున్నారనే విషయాన్ని గ్రహించలేక పోతున్నారు. అల్లాహ్ తాలాకు వ్యతిరేకముగా నిలబడినచో వారి వినాశనమే జరుగుతుంది. అల్లాహ్ తాలా తన దాసులకు సహాయ సహకారాలను అందిస్తుంటాడు.

అల్లాహ్ తాలా యొక్క సహాయ , సహకారాలను, ప్రోధ్భల్యములను మనం ప్రపంచంలోని సుదూర దేశాలలో కూడ చూస్తున్నాము. సాధారణంగా మానవులు చేరుకోని ప్రాంతాలలో కూడ, అతి కష్టముగా చేరుకునే దారులుంటాయి. అయినా కూడ అల్లాహ్ తాలా ఆయా ప్రాంతాలలో కూడతన సహాయ సహకారాల దృశ్యాలను ప్రదర్శిస్తున్నాడు. వ్యతిరేకులు తమ శక్తిసామర్థ్యం మేరకు ప్రయత్ని స్తుంటారు. కాని చివరికి ఓటిమిని చవిచూస్తుంటారు.

ధన, మాన, ప్రాణలను నష్టపర్చి జమాఅత్ సభ్యులను భయాందోళనలకు గురి చేయుటకు కూడ ప్రయత్నిస్తుంటారు. కాని ఇలాంటి సంఘటణలే జమాఅత్ సభ్యుల విశ్వాసాన్ని ఇంకా పటిష్టం చేస్తుంటాయి.

ప్రపంచంలో అల్లాహ్ తాలా ప్రదర్శించే తన సహాయ సహకారాల సంఘటనలు, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో అల్లాహ్ తాలా చేసిన వాగ్దానాలు ఏ విధముగా పూర్తి చేయబడుతున్నాయో వాటినన్నింటిని సమీకరించడం అసాధ్యమైన పని. కాని ప్రస్తుతం జమాఅత్ అభివృద్ధికి చెందిన కొన్ని సంఘటణలను అనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం బైఅత్ చేయమని, వారి (అ)ను విశ్వసించమని అల్లాహ్ తాలా ప్రజల మనస్సులను ఎలా ప్రేరేపిస్తున్నాడో ప్రస్తావించుతాను.

సాధారణముగా కొందరు వ్యతిరేకిస్తుంటారు. వారి తక్కువ పరిజ్ఞానం వలనే వారు అలా వ్యతిరేకిస్తుంటారు. కాని వారికి వాస్తవం తెలిసినప్పుడు వారు వ్యతిరేకతను వీడనడడమే గాకుండా జమాఅత్‌ను కూడ స్వీకరిస్తుంటారు. ఇలాంటి ఒక సంఘటనయే ప్రస్తావించబోతున్నాను. కాంగోషాకు చెందిన అమీర్ జమాఅత్ ఇలా వ్రాసారు. కాంగో సెంట్రల్ రాష్ట్రానికి చెందిన ఒక గ్రామంలో ఈసా సాహెబ్ పేరుగల మన ముఅల్లిమ్ గారు ఉన్నారు. వారు జమాఅత్ బృందంతో ప్రచారానికి బయలుదేరినారు. ఆ ప్రాంతానికి చెందిన ఒక మస్జిద్ ఇమాం గారైన జిబ్రాయిల్ గారు జమాఅత్‌ను వ్యతిరేకించుటలో చాలా పేరుగాంచినారు. ఈ క్రమంలో వారితో మసీహ్ మరణం, ఇమాం మహ్ది ఆగమనంకు చెందిన అంశాలపై చర్చించడం జరిగింది. హజ్రత్ ఈసా (అ) సజీవంగా ఉన్నారనే అభిమతం వలన నవూజ్ బిల్లాహ్ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్థాయికి అవమానం కల్గుతుందనే విషయాన్ని నచ్చజెప్పడం వలన వారు కూడ అర్థం చేసుకున్నారు. వారిలో పాకిస్తాన్ మౌల్వీలకు ఉన్నట్లుగా మొండితనం లేకుండెను. కావున ఇమాం మహ్ది ఆగమనంకు చెందిన అంశం కూడ వారికి అర్థమైనది. అందువలన వారు ఆ సమయంలోనే తమ కుటుంబానికి చెందిన ఆరుగురు సభ్యులు మరియు తన 21 మంది అనుచరులతో కలిసి బైఅత్ చేశారు. అలా ఆ ప్రాంతంలో కూడ జమాఅత్ స్థాపన జరిగింది.

కొన్ని చోట్ల అల్లాహ్ తాలా స్వయముగా బైఅత్ చేయుటకు అనువైన వాతవరణాన్ని కల్పిస్తుంటాడు. ఈ క్రమంలో గనికనాకరికి చెందిన మన ముబల్లిఫ్ గారు ఇలా వ్రాసారు. వారి ప్రాంతంలో కుటోయా అనే ఒక గ్రామం ఉన్నది. వీరు ఆ గ్రామానికి ప్రచారం చేయడానికి వెళ్ళారు. ఆ గ్రామస్థులకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంగారి సందేశాన్ని వివరముగా అందించారు. ఆ గ్రామానికి చెందిన వృద్ధులలో పెద్దవారు ఒకరు ఇలా అన్నారు. వారు తన తాతా గారి నుండి మహ్ది మహ్ది అనే పదాన్ని పదే పదే విన్నట్లుగా, కాని ఆ విషయం ఏమిటో అర్థమయ్యేది కాదని, వారి తాతాగారు కూడ వివరించి ఆ విషయాన్ని చెప్పలేదని, ఆం ఆ మహ్దికి ఇస్లాంకు ఒక అనుబంధం ఉన్నదని మాత్రమే చెప్పినట్లుగా ఆ సందర్భములో చెప్పారు. కాని నేడు మీరు ఇమాం మహ్దిని గూర్చి ఎంతో వివరముగా విడమర్చి చెప్పారు. కావున నేను మనస్ఫూర్తిగా అహ్మదియ్యత్‌లోకి చేరుతున్నాను అని అక్కడే ప్రకటించాడు. అంతేగాకా ఆ గ్రామ ప్రజలనుద్దేశించి ఇలా అన్నారు. మీరు కూడ ఈ జమాఅత్‌లో చేరండి. ఎందుకనగా నేను ఆఫ్రికా ఖండానికి చెందిన అనేక దేశాలలో పర్యటించాను. అన్ని చోట్ల అహ్మదియ్యా ముస్లిం జమాఅత్‌యే ఇస్లాంకు సేవచేస్తూ కనిపించింది. మిగిలిన ముస్లిం వర్గాలను చూసినచో వారు ప్రపంచాన్ని సంపాదించే పనిలో నిమగ్నమైపోయారు. లేదా ఒక వర్గం వారు మరొక వర్గాన్ని కాఫిర్ అని ఫత్వాలు జారి చేయుటకే తమ పరిజ్ఞానాన్ని ఖర్చు చేస్తున్నారు. ఈ ఒక్క జమాఅత్ ఖుర్‌ఆన్ మరియు ఇస్లాం సేవ చేస్తుంది. కావున అల్లాహ్ తాలా అనుగ్రహంతో ఆ గ్రామానికి చెందిన ఇమాంతో పాటు అనేక మంది బైఅత్ చేశారు. అలా అక్కడ కూడ ఒక పెద్ద జమాఅత్ స్థాపించబడింది.

అదే విధముగా గాంబియాకు చెందిన ముబల్లిఫ్ ఇంచార్జ్ గారు ఇలా వ్రాసారు. నయా మీనా అనే వారి జిల్లాకు చెందిన ఒక గ్రామానికి వారు ఏర్పాటు చేసిన ప్రచార బృందం వెళ్ళింది. ఆ గ్రామస్థులకు వారు ఇస్లాం మరియు అహ్మదియ్యత్‌ను గూర్చిన సందేశాన్ని అందించారు. ఇమాం మహ్దికి చెందిన నిజమైన మరియు ఆకర్షనీయమైన బోధనలను గూర్చి తెలియపరిచారు. అంతేగాకా వారికి 10 బైఅత్ నిబంధనలను కూడ చదివి వినిపించారు. వారు గ్రామస్థులైనా కూడ తెలివి తేటలు ఉన్నావారు. 10 బైఅత్ నిబంధనలను విన్న తరువాత వారు ఆశ్చర్యపోయారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి చేసినట్లుగా ఇవే అసలైన ఇస్లాం బోధనలను అని వారు అర్థం చేసుకున్నారు. అందువలన వారు మేము మొదటి సారిగా ఇస్లాంకుచెందిన ఇంతఅందమైన, గొప్పవైనా బోధనలను గూర్చి విన్నాము. మా వద్ద ఉన్నటు వంటి గొప్ప గొప్ప ఉలమాలు కూడ ఇలాంటి బోధనలను గూర్చిన సందేశాలను అందించలేరు అని కూడ తెలిపారు. అలా చివరికి అహ్మదియ్యత్‌యే అసలైన ఇస్లాం అని భావించి తాము కూడ అహ్మదియ్యా జమాఅత్‌లో చేరుతామని చెప్పారు. అంతేగాకుండా అహ్మదియ్యా జమాఅత్‌యే మానవున్ని అల్లాహ్ యొక్క ఆగ్రోషం నుండి కాపాడుతుందని గ్రహించారు. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన చాలా సమయం వరకు ప్రశ్నోత్తరాల కార్యక్రమం కొనసాగిన తరువాత సుమారు 200ల మంది సభ్యులు బైఅత్ చేసి అహ్మదియ్యత్‌లో చేరినారు.

ఆఫ్రికాకు చెందిన మరొక దేశం నుండి మన ముబల్లిఫ్ గారు ఇలా వ్రాసారు. ప్రచార కార్యక్రమాలో కొన్ని సార్లు కొన్ని సంఘటనలు సాధారణముగానే కనిపిస్తుంటాయి. కాని వాటి వెనకాల అల్లాహ్ తాలా సహాయ సహకారాలు ఉంటాయి. వారు ఇలా తెలిపారు. మా ప్రచార బృందం కావొంటికి చెందిన బామా అనే ప్రముఖ నగరము మరియు జిల్లా కేంద్రంలో ప్రచారం నిర్వహించే కార్యక్రమాన్ని రూపొందిస్తున్నాము. మేము ఇంకా మస్జిద్‌లోనే కూర్చొని ఉండగా ఆ నగరానికి చెందిన నలుగురు వ్యక్తుల బృందం మమ్ములను కలవడానికి వచ్చింది. వారిలో ఒక మహిళ కూడ ఉన్నది. ఆ మహిళ ఆ నగరపు మహిళ వ్యవస్థకు చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. ఆ బృంద సభ్యులు మేము మిమ్ములను మా నగరానికి ఆహ్వానించుటకు వచ్చాము. కావున మీరు మా నగరానికి రండి. జమాఅత్ సందేశాన్ని అందజేయండి. ఎందుకనగా మీ జమాఅత్ ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తుందని , ప్రత్యేకించి బాలబాలికలకు ఖుర్‌ఆన్ మజీద్ నేర్పించు ఏర్పాట్లను చేస్తుందని మాకు తెలిసింది అని తెలిపారు. కావున మేము మరుసటి రోజే ఆ నగరానికి వెళ్ళడానికి సిద్ధమైనాము. మేము ఆ నగరానికి చేరుకొని జమాఅత్‌ను గూర్చి పరిచయం చేశాము. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఆగమనపు ముఖ్యోద్దేశం మరియు లక్ష్యంను గూర్చి వివరించాము. ఆ తరువాత ప్రశ్నోత్తరాల కార్యక్రమము కూడ చాలా సమయం వరకు కొనసాగింది. ఆ కార్యక్రమము ముగిసిన తరువాత ఆ నగరవాసులు ఆ రోజు నుండే జమాఅత్‌లో చేరిపోవాలని తీర్మానించుకున్నారు. అలా ఆ నగరంలో కూడ జమాఅత్ స్థాపించబడింది. ఆ తరువాత వారు ఆ నగరానికి చెందిన బాలబాలికలందరిని ఏకం చేసి మా ముందుకు తీసుకవచ్చి నేటి నుండి వీరు కూడ జమాఅత్ పిల్లలే కావున మీరు వీరికి ఏవిధముగా ఖుర్‌ఆన్‌ను నేర్పిస్తారో మాకు తెలియజేయండి అని అడిగారు. మన మురబ్బి గారు ఇలా తెలిపారు. నేను వారిలో నుండి ఇద్దరు పిల్లలను ఖుర్‌ఆన్ నేర్పించుటకు ఎంచుకున్నాను. ఆ తరువాత వారు తిరిగి వెళ్ళి వారి మస్జిద్‌లో మిగిలిన పిల్లలకు ఖుర్‌ఆన్‌కరీంను నేర్పిస్తారు అని సమాధానం ఇచ్చాను. మరల ఇలా తెలిపారు. మేము కేవలం ఒక సంకల్పానే ఏర్పర్చుకున్నాము. అల్లాహ్ తాలా ఆ సమయంలో తన సహాయ సహకారాలను మాకు అందించాడు. పాకిస్తాన్‌లో ఖుర్‌ఆన్ చదవడం ప్రక్కన పెట్టినచో మనము ఖుర్‌ఆన్ కరీం వినకూడదని నిబంధనలను విధించారు. అతడు ఖుర్‌ఆన్ కరీం ఎందుకు వింటున్నాడు? అని ఒక అహ్మదీయునిపై కేసు పెట్టారు. ఇది అక్కడి ప్రముఖ ముసల్మానుల ఇస్లాం. మరోవైపు ప్రజలు ఖుర్‌ఆన్ నేర్పించమని వారి పిల్లలను జమాఅత్‌కు అప్పగిస్తున్నారు. ఎందుకంటే జమాఅత్‌యే ఖుర్‌ఆన్‌ను గూర్చిన సరైన పరిజ్ఞానంను కల్గియున్నది.

కొందరు అహ్మదియ్యత్‌ను స్వీకరించిన తరువాత ఏదో ఒక అత్యాశకు గాని లేదా భయాందోళనలకు గురైకాని అహ్మదియ్యత్‌ను వీడుతారు. ఆపై ఆ ప్రాంతంలో అహ్మదియ్యత్‌ను అంతమొందిస్తామని భావిస్తారు. కాని అల్లాహ్ తాలా వారి ఆలోచనలను వారిపైనే పడేస్తాడు. అతని వాగ్దానం మేరకు జమాఅత్ అభివృద్ధి చెందుతూనే ఉంటుంది. అయివరి కోస్ట్‌కు చెందిన ముబల్లిఫ్ గారు ఈ విధముగా వ్రాసారు. ఓమే అనే రీజన్‌లో క్రేజూకియే అనే ఒక ప్రాంతం ఉన్నది. ఆ ప్రాంత ప్రజలలో అధికులు 2008లో జమాఅత్‌లో చేరినారు. ఒక చిన్న మస్జిద్ ఆ సమయంలో వారు నిర్మించుకుంటున్నారు. ప్రజలు వారి స్వంతముగా నిర్మించుకుంటున్నారు. ఆ మస్జిద్‌ను కూడ ప్రజలు జమాఅత్‌కు ఇచ్చారు. జమాఅత్ ఆ మస్జిద్‌ను పూర్తి చేసింది. కాని కొన్ని సంవత్సరాల తరువాత అక్కడి ప్రాంతీయ ఇమాం నిజానికి అతడు ముందుగా బైఅత్ చేసి జమాఅత్‌లో చేరినప్పటికి అతని

మెదడులో పురుగు పరిగెత్తింది. అందువలన అతడు జమాఅత్ నుండి విడిపోయాడు. ఆపై మస్జిద్‌ను స్వాధీనపర్చుకున్నాడు. జమాఅత్‌నుండి దూరంగా ఉండమని ఆ ప్రాంత ప్రజలను రెచ్చగొట్టసాగాడు. కాని ఆ ప్రాంత ప్రజలు మాత్రం అల్లాహ్ తాలా దయవలన జమాఅత్‌లోనే స్థిరముగా ఉన్నారు. మొత్తానికి ఆ మౌల్వీ మస్జిద్‌ను స్వాధీనపర్చుకున్న తరువాత జమాఅత్ ప్రజలు ప్లాస్టిక్ సీట్లు మరియు కొన్ని కర్రల సహాయంతో తాత్కాలికమైన మస్జిద్‌ను ఏర్పాటు చేసుకున్నారు. అక్కడే నమాజ్‌లు చదవడం ప్రారంభించారు. జమా నమాజ్‌ను కూడ ప్రారంభించారు. పటిష్టమైన మస్జిద్ మన నుండి దూరమైంది కదా అని వారు ఎన్నడు కూడ చింతించలేదు. మొత్తానికి అల్లాహ్ తాలా అనుగ్రహించాడు. ఆ సంవత్సరమే అక్కడి జమాఅత్‌కు రెండు అంతస్థుల అందమైన మస్జిద్‌ను నిర్మించుకునే భాగ్యము లభించింది. ఆ మస్జిద్‌కు గోపురం మరియు మినారులు కూడ ఉన్నాయి. ఏ మస్జిద్‌నైతే అహ్మదియ్యేతర ఇమాం స్వాదీనపర్చుకున్నాడో అంతకంటే రెట్టింపు స్థాయిలో మరియు అందమైన మస్జిద్‌ను వారు ఆ ప్రాంతంలో నిర్మించుకోగలిగారు.

పాకిస్తాన్‌లో కూడ ఒకవైపు మన మస్జిద్‌ల మినారులను కూల్చివేస్తున్నారు. మస్జిద్‌లో ఉన్నటు వంటి మెహ్‌రాబ్‌లను కూల్చివేస్తున్నారు. కాని మరొకవైపు అల్లాహ్ తాలా ఇతర ప్రాంతాలలో మనకు అందమైన మస్జిద్‌లను నిర్మించుకునే భాగ్యాన్ని కల్పిస్తున్నాడు. చాలా అధిక సంఖ్యలో అనుగ్రహిస్తున్నాడు.

వ్యతిరేకుల కుట్రలు, కుతంత్రాలకు భిన్నముగా అల్లాహ్ తాలా జమాఅత్‌కు ఏ విధముగా సహాయాన్ని అందిస్తాడు అనే విషయాన్ని చూద్దాం. ఆఫ్రీకాలో చాడా అనే ఒక దేశం ఉన్నది. అక్కడి ముబల్లిగ్ గారు ఇలా వ్రాసారు: 2022, మార్చిలో జమాఅత్‌కు చెందిన ప్రథమ మస్జిద్ యొక్క ప్రారంభోత్సవం జరిగింది. గడిచిన సంవత్సరానికి చెందిన విషయాన్ని తెల్పుచున్నాను. ఈ సంవత్సరానికి చెందిన విశ్వాసభరిత అంశాలు త్వరలోనే వస్తాయి. ఇలా తెలిపారు. చాడా రాజధానిలో మన మస్జిద్ ప్రారంభోత్సవం జరిగింది. అహ్మదియ్య జమాఅత్ మన దేశంలో ఒక నూతన మతాన్ని తీసుకవచ్చిందని ఈర్ష్యా పరులు రకరకాల ఎత్తుగడలు వేశారు. ప్రారంభోత్సవం తరువాత జమాఅత్ పేరు నలుమూలల మారుమ్రోగుతుండడంతో ఈర్ష్యా పరుల సంఖ్య కూడ పెరుగుతూ పోయింది. వారి కుట్రలు కూడ పెరుగసాగాయి. మురబ్బిగారు మరల ఇలా వ్రాసారు. మా ప్రాంతానికి చెందిన ఇమాంలు మరియు మౌల్వీలు వారి వారి మస్జిద్‌లలో జమాఅత్ వ్యతిరేకముగా ఉపన్యాసాల పరంపరను మొదలుపెట్టారు. అహ్మదియ్యుల మస్జిద్‌ను మూసివేయాలని దుష్ప్రచారం చేయడం మొదలుపెట్టారు. ఇందుకై వారు ప్రజలను ఏకం చేశారు. చాడాలో ఉన్నటు వంటి ఇస్లామీక్ కౌన్సిల్ వద్దకు కూడ చేరుకోని మీరు అహ్మదీయులకు మస్జిద్‌ను నిర్మించుకోవడానికి అనుమతిని ఎందుకు ఇచ్చారు?. మస్జిద్‌లో జుమా నమాజ్ చదువుకోవడానికి ఎందుకు అనుమతించారు? ఆ మస్జిద్‌ను వెంటనే మూసివేయండి. ఆ మస్జిద్ వలన మా ప్రాంతంలో అల్లరులు అలజడులు చెలరేగపోతున్నాయి అని విన్నవించుకున్నారు. అందుకు ఇస్లామీక్ కౌన్సిల్ సభ్యులు ఇలా అన్నారు. నమాజ్‌లు చేసుకోవడం అహ్మదీయుల హక్కు. అల్లాహ్ గృహమైన మస్జిద్‌ను మేము ఎలా మూసివేయగలము. ఒకవేళ మీకు అల్లరులు అలజడులు చెలరేగుతున్నట్లుగా కనిపించినచో మీరు సమీపంలోఉన్నటు వంటి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయండి అని సమాధానం ఇచ్చారు. అక్కడి ఇస్లామీక్ కౌన్సిల్‌కు ఈ మాత్రం తెలివి తేటలున్నాయి. పైగా న్యాయబద్ధముగా వ్యవహరించారు. వారు ఎవరికి భయపడలేదు. పాకిస్తాన్‌లో న్యాయమూర్తులు కూడ ప్రజల భయంతో మనకు వ్యతిరేకముగా తీర్పులిస్తుంటారు. మనం అక్కడ వాటిని మస్జిద్ అని పిలవడం దూరం, మస్జిద్‌లలో నమాజ్ చదవడానికి, దుఆలు చేసుకోవడానికి కూడ అనుమతి లేదు. మొత్తానికి ఈ ఈర్ష్యా పరులు అక్కడి నుండి నేరుగా సమీపంలో ఉన్నటు వంటి పోలీస్ హెడ్‌క్వార్టర్‌కు వెళ్ళి మా ప్రాంతంలో అల్లరులు చెలరేగుతున్నాయి. కావున అహ్మదీయులను బంధించండి, వారు ఒక క్రొత్త మతాన్ని తీసుకవచ్చారు, నవూజుబిల్లాహ్ ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను విశ్వసించరు అని ఫిర్యాదు చేశారు. అందుకు పోలీస్ అధికారులు మన ముబల్లిఘ్ గారిని పిలిపించారు. జమాఅత్‌కు చెందిన రిజిస్ట్రేషన్ కాపి మరియు మస్జిద్ నిర్మించుకొనుటకు పొందిన అనుమతి పత్రాలను చూపించమని కోరారు. అన్ని పత్రాలను అధికారులకు సమర్పించడం జరిగింది. ఆ తరువాత అధికారులు మీరు వెళ్ళిపోండి, పరిశీలించిన తరువాత మీతో మాట్లాడుతాను అని అన్నారు. ఆ తరువాత ఆ పోలీస్ అధికారి ఆ ప్రాంత ముఖ్యాధికారిని పిలిపించుకున్నారు. ఆపై వారిని మీ ప్రాంతంలో అహ్మదీయులు మస్జిద్‌ను నిర్మించుకున్నారు. వారు ఒక క్రొత్త మతాన్ని తీసుకవచ్చారు. పైగా వారు ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను విశ్వసించరు అని విన్నాను. ఇందుకు మీ సమాధానం ఏమిటి? అని అడిగారు. అందుకు ఆ ప్రధానాధికారి అలాంటిది ఏదియు లేదు. నేను స్వయముగా గత జుమా వారి మస్జిద్‌లోనే చదివాను. వారు కూడ ముసల్మానుల వలే నమాజ్‌లు చదువుతారు. మూడు సంవత్సరాలుగా నేను జమాఅత్ సభ్యులను చూస్తున్నాను. మానవ సేవా కార్యక్రమాలు అధికముగా చేస్తుంటారు అని సమాధానం ఇచ్చారు. మొత్తానికి ఆ పోలీస్ అధికారి ఒకరోజు మన మస్జిద్‌ను సందర్శించడానికి కూడ వచ్చాడు. మస్జిద్ బయట లా ఇలాహా ఇల్లల్లాహు ముహమ్మదు ర్రసూలుల్లాహ్ అని వ్రాసి ఉండడాన్ని చూసి ఆశ్చర్యపోయాడు. మీరు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను విశ్వసించుతున్నారు కదా అని అన్నారు. ఆపై మస్జిద్‌లోని ప్రాంగణంలో ఖుర్ఆన్ సూక్తులు లిఖించి ఉండడాన్ని చూసి ఇంకా ఆశ్చర్యపోయారు. మీ ఖిబ్లా కూడ ఒకే విధముగా ఉన్నది. మస్జిద్‌లోని వరుస క్రమములు కూడ ముసల్మానుల మస్జిద్‌ల వలే ఉన్నాయి. కాని నాకు మాత్రం మీరు ఏదో క్రొత్త మతాన్ని తీసుకవచ్చినట్లు ఫిర్యాదు చేశారు అని తెలిపాడు. మొత్తానికి ఆ పోలీస్ అధికారి కూడ ఎలాంటి చర్యలు చేపట్టకుండానే వెళ్ళిపోయాడు. చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి అహ్మదియ్యేతురుల ఇళ్ళలోకి వెళ్ళి వివరాలు సేకరించాడు. వారు మాకు అహ్మదీయులతో ఎలాంటి సమస్య లేదని అన్నారు. అలా పోలీస్ అధికారుల వలన కూడ వారి ఆకాంక్ష నెరవేర నందున వారే ఇళ్ళలోకి వెళ్ళి అహ్మదీయులను ఇక్కడి నుండి వెళ్ళగొట్టమని నిరసలు చేయండి అని కోరారు. కాని ఆయా ప్రజలు మాత్రం మస్జిద్ అల్లాహ్ గృహము కావున, మాకు వారిలో ఇస్లాంకు విరుద్ధమైన ఏ పని కూడ కనిపించడం లేదు అని సమాధానం ఇచ్చారు. మొత్తనికి వారికి అన్నిచోట్ల అపజయం కల్గినందున ముఖము చాటుచేసుకున్నారు.

జమాఅత్‌లో చేరమని అల్లాహ్ తాలా ప్రజల మనస్సులను ఎలా మార్చుతున్నాడో తెల్పే విషయాన్ని బెలీజ్‌కు చెందిన మన ముబల్లిఘ్ గారు ఇలా వ్రాసారు. మధ్య అమెరికాకు చెందిన ఒక దేశం పేరు బెలీజ్. మేథోడిస్ట్ చర్చ్‌తో పటిష్టమైన అనుబంధాన్ని కల్గియున్న ఒక క్రైస్తవ మహిళ మస్జిద్ నూర్‌ను నిర్మించడాన్ని చూసినందున అల్లాహ్ తాలా వారి మనస్సులో ఇస్లాం ధర్మమును స్వీకరించాలనే ఒక బలమైన కోరికను కల్గించాడు. మస్జిద్ నిర్మాణం పూర్తి అయిన తరువాత మస్జిద్‌ను ప్రారంభించినప్పుడు వారు తమ మిత్రులతో నేను వారిలో చేరి జమాఅత్ భాగస్వామ్యురాలిని కావాలని దేవుడు నా మనస్సులో ఆకాంక్షను కల్పించాడు అని వినిపించింది. అందుకు వారి మీత్రులు మీ ఇంటికి సమీపంలో మరొక మస్జిద్ ఉన్నది కదా! ఒకవేళ నీవు ఇస్లాంను స్వీకరించాలనుకుంటున్నచో ఆ మస్జిద్‌లోకే వెళ్ళవచ్చును కదా? అని అడిగారు. అందుకు ఆ మహిళ ఇలా సమాధానం ఇచ్చింది. కాదు, కాదు. దేవుడు నా మనస్సులో అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి ఆకాంక్షను పుట్టించాడు. వీరు సరైనవారు. కావున నేను వారిలోనే చేరుతాను . అలా ఆ మహిళ మస్జిద్ నూర్‌కు చేరుకున్నది. వారికి జమాఅత్‌ను గూర్చి పరిచయం చేయగా, అల్లాహ్ తాలాఆమేను ఎలా జమాఅత్‌లోకి తీసుకవచ్చాడో అని ఆలోచించి చాలా భావోద్వేగానికి గురైనది. మరబ్బి గారు ఆ మహిళకు అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు నీ ప్రచారాన్ని భూమండలపు అంచుల వరకు చేరవేస్తాను అని దైవవాణిని అందించాడు అని కూడ తెలిపారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జమాఅత్ కొరకు అల్లాహ్ తాలా ఈ విధముగా పని చేస్తున్నాడు. కావున మస్జిద్‌కు వచ్చిన తరువాత ఇస్లాం మరియు అహ్మదియ్యత్‌ను గూర్చి తెలుసుకున్న తరువాత కొన్ని రోజుల తరువాతనే ఆ మహిళ బైఅత్ చేసి అహ్మద్యిత్‌లో చేరినది.

కొన్ని సందర్భాలలో కొంత మంది తప్పుడు సమాచారం మేరకు లేదా ప్రజల మాటలు విని జమాఅత్‌ను వ్యతిరేకిస్తుంటారు. కాని నిజానికి వారు సహృదయులై ఉంటారు. అలాంటి వారికి అల్లాహ్ తాలా ఏ విధముగా సన్మార్గంను చూపుతాడు అనే విషయాన్ని గూర్చి గెంబియాకు చెందిన ముబల్లిఘ్ గారు ఇలా వ్రాసారు: జమార జిల్లాలో ఒక ప్రాంతం ఉన్నది. ఆ ప్రాంతంలో నూతనంగా నిర్మించబడే మస్జిద్ కొరకు తలుపులు, కిటికీల కోసం అద్దాలను కొనుగోలు చేస్తున్నాము. అద్దాలను కోసి సైజ్ చేయడంలో నేర్పరి అయిన వ్యక్తి పేరు అబూబకర్ సాబాలి. మస్జిద్ కొరకు అద్దాలను కొనుగోలు చేశాము అని అతనికి చెప్పగా అతడు తన కూలిని తగ్గించాడు. పైగా మస్జిద్ పని కావున నేను తక్కువ కూలి తీసుకుంటాను అని అన్నాడు. మరల ఇలా తెలిపారు. మేము అద్దాలను తీసుకోని అతని వర్క్‌షాపు వద్దకు వెళ్ళగా అప్పటికే అతనికి ఇది అహ్మదియ్య ముస్లింల మస్జిద్ అని తెలిసింది. కావున అతడు చాలా కోపంతో నిండిపోయాడు. ఆ కోపంతో అద్దాలను పగలగొట్టాడు. అలా పగల గొట్టుతున్న సమయంలో అతడు కూడ

గాయపడ్డాడు. కాని అల్లాహ్ తాలా అతనికి ఏ విధముగా మార్గదర్శకం చేశాడో చూడండి. అతడే మరల ఇలా తెలిపాడు. నేను రాత్రి కలలో గట్టిగా అరుస్తున్నట్లుగా చూశాను. సముద్రంలో మునుగుతున్నట్లుగా చూశాను. సహాయం చేయడానికి ఎవరు లేని పరిస్థితి. అంతలోనే ఒక పడవ కాపాడడానికి వస్తున్నట్లుగా కనిపించింది. ఆ పడవలో అమీర్ జమాఅత్ మరియు మురబ్బిగారిని చూశాను. తెల్లవారుతే శు క్రవారం. కావున మిషన్ హౌజ్‌కు వచ్చాడు. బైఅత్ చేసి అహ్మదియ్యత్‌లో చేరినాడు.

అదే విధముగా తంజానీయాకు చెందిన మరొక అహ్మదియ్యత్‌ను స్వీకరించు ఘటన గలదు. సేమీ రిజన్‌కు చెందిన ఒక మవాబేమా అనే ఒక ప్రాంతం ఉన్నది. మరల ఇలా తెలిపారు. ముఅల్లిమీన్‌లు ప్రచారం చేశారు. ప్రాంతీయ ప్రజల నుండి మస్జిద్ మరియు మిషన్ హౌజ్ కొరకు స్థలాన్ని కొనుగోలు చేయాలని చూసినప్పుడు ప్రతి ఒక్కరు అధిక ధరను చెప్పారు. వివరాలు అడిగి తెలుసుకోగా, అక్కడి ప్రాంతీయ ఫాద్రీలు మనకు వ్యతిరేకముగా ఒక కంపేనీయన్ ఏర్పాటు చేశారు. అనగా ఎవరు కూడ మస్జిద్ మరియు మిషన్ హౌజ్ కొరకు స్థలాన్ని విక్రయించరాదని నిర్ణయించుకున్నారు. అందుకు కారణం ముసల్మానుల వద్ద జిన్నాతులు ఉంటాయి. ఖుర్ఆన్ ద్వారా వారు ఎవరినైన హతమార్చుతారు. ఆ విషయం ఎవరికి సరిగ్గా తెలియదు అని ప్రచారం చేశారు. కావున ప్రజలు భయపడి ఎవరు కూడ మన మస్జిద్‌కు స్థలాన్ని విక్రయించడానికి ముందుకు రాలేదు. ఆ ప్రాంతం మొత్తం క్రైస్తవులది. అప్పుడు ముఅల్లిములు ఇంటింటికి వెళ్ళి ప్రజలలో అనుమానాలను దూరం చేశారు. ప్రజల ఆలోచనలను మార్చుటకు ప్రయత్నించారు. కొన్ని నెలల తరువాత ఒక వ్యక్తి తన ఎకరం స్థలాన్ని జమాఅత్‌కు విక్రయించడానికి ముందుకు వచ్చాడు. అతని నుండి జమాఅత్ స్థలాన్ని కొనుగోలు చేసింది. మస్జిద్ కోసం స్థలాన్ని విక్రయించిన తరువాత చాలా శుభములు కల్గినాయని ఆ వ్యక్తి తెలిపాడు. మరల ఇలా తెలిపాడు. ఒక వ్యక్తి తనకు చాలా సంవత్సరాలుగా బాకీ చెల్లించడం లేదు. అందువలన అతని చాలా పనులు ఆగిపోయాయి. స్థలాన్ని విక్రయించిన కొన్ని రోజులకే ఆ వ్యక్తి వచ్చి బాకీకి చెందిన మొత్తం నగదును చెల్లించాడు. ఆ వ్యక్తి బాకీ తీర్చిడం వలనే నేను నా అప్పులను కూడ చెల్లించాను. మొత్తానికి అతడు ఈ విషయంతో ప్రభావితుడై తన కుటుంబంతో సహా అహ్మదియ్యత్‌ను స్వీకరించాడు. మరల ఇలా తెలిపారు. ఆ తరువాత పరిస్థితులు ఎంతగా అనుకూలించాయనగా వందలాది మంది ప్రజలు బైఅత్ చేసి జమాఅత్‌లో చేరినారు. అక్కడ ఒక పెద్ద మస్జిద్‌ను మరియు మిషన్ హౌజ్‌ను నిర్మించుకునే భాగ్యాన్ని కూడ అల్లాహ్ తాలా కల్పించాడు.

అల్లాహ్ తాలా ఎవరికైతే మార్గదర్శకం చేయాలని భావిస్తాడో అతని కొరకు మార్గదర్శకపు విధానలను విచిత్రమైన పద్ధతులలో అనుగ్రహిస్తాడు.

ఆఫ్రీఫాకాలో సౌతోమే అనే ఒక ప్రాంతం ఉన్నది. అక్కడి ముబల్లిఫ్ ఇంచార్జ్ ఇలా వ్రాసారు: మరాకిష్ నుండి ఒక పర్యాటకుడు సౌతోమేకు వచ్చాడు. ఇక్కడ ముసల్మానులకు చెందిన మస్జిద్ ఎక్కడైనా ఉన్నదా? అని అతను అక్కడి ప్రజలను అడిగాడు. ప్రజలు అతనికి మన మిషన్ హౌజ్‌ను చూపించారు. అతను జుమా నమాజ్ మాతో పాటు కలిసి చదివాడు. ఆ తరువాత అతనికి ఇది అహ్మదియ్యా ముస్లిం జమాఅత్ వారి మస్జిద్ అని అర్థమైనది. అతను కొన్ని ప్రశ్నలు అడిగాడు. ఆ తరువాత అతడు సిర్రుల్ ఖిలాఫా మరియు మజ్‌హబ్‌కే నామ్ పర్ ఖూన్ అనే పుస్తకాలను అరబిలో చదివాడు. ఎం.టి.ఏ అల్ అరబియా కార్యక్రమాలను వీక్షించాడు. కొంత సమయం అక్కడే ఉండిపోయాడు. ఆ రోజులలో ప్రపంచ బైఅత్ కార్యక్రమము కొనసాగుతున్నది. బహుశా అది రికార్డింగ్ కార్యక్రమమై ఉంటుంది. ఆ కార్యక్రమాన్ని చూశాడు. మరల ఇలా తెలిపారు. మార్చిలో అనగా గత సంవత్సరం మార్చిలో అతడు రెండవసారి వచ్చాడు. ఆపై ఇలా అన్నాడు నేను ఒకసారి మీ బైఅత్ ఫారమును చూడాలనుకుంటున్నాను. అందుకు మేము అరబిలో ఉన్నటు వంటి బైఅత్ ఫారమును ఇచ్చాము. అతడు బైఅత్ ఫారమును నింపి తీసుకవచ్చాడు. అందుకు నేను మీరు ఇంత త్వరగా నిర్ణయం తీసుకోకండి, కొంత కాలం దుఆలు చేసి ఆ తరువాత నిర్ణయం తీసుకోండి అని సలహా ఇచ్చాము. అప్పుడు అతడు నేను రాత్రి మొత్తం దుఆ చేశాను. నా మనస్సు సంతృప్తిగా ఉన్నది. కావున ఇంకా నేను ఎదురు చూడలేను. ఇమాం బైఅత్ చేయకుండానే ఒకవేళ నేను మరణించినచో ఎవరు సమాధానం ఇస్తారు. మరల అతడు ఇలా అన్నాడు. అహ్మదియ్యా జమాఅత్ సత్యంపై ఉన్నదని నేను గ్రహించాను. అప్పుడు నేను అతనితో మీ దేశంలో ఉన్న ఇతర ముసల్మానులు నిన్ను వ్యతిరేకిస్తారు. మీ తల్లిదండ్రులు మిమ్ములను వ్యతిరేకిస్తారు. వీరిని ఎలా ఎదుర్కొగలవు? అని ప్రశ్నించాము. అందుకు అతడు ఇలా అన్నాడు. నేను వారికి మరియు నా తల్లిదండ్రులకు ముందే చెప్పాను . ఎవరికి ఎలాంటి అభ్యంతరం లేదు. పైగా వారు సంతోషంగా ఉన్నారు. మరోసారి ఒకవేళ వ్యతిరేకత ఎదురైన ఏం భయం లేదు. ఎందుకనగా నిజమైన ఇస్లాంపై మరణం రావడం కంటే గొప్ప అదృష్టం మరొకటి ఏముంటుంది. మురబ్బి గారు మరల ఇలా తెలిపారు. వారి తల్లిదండ్రులు కూడ వీడియో ద్వారా నాతో మాట్లాడినారు. చాలా సంతోషాన్ని వ్యక్తపర్చినారు. వారి కుమారుడికి కూడ హితోపదేశం చేశారు. ఆ మాటలన్నింటిని నేను కూడ విన్నాను. నీవు బైఅత్ చేసినచో ఇకపై జమాఅత్‌తో స్థిరముగా ముడిపడి ఉండాలి. నీ పటిష్టమైన నిలకడను చూపించుము. ఇప్పుడు ఒక అహ్మది అనగా మరాకిశష్‌లో అహ్మదీయులు ఉన్నప్పటికి అతనికి జమాఅత్‌ను గూర్చిన వివరాలు తెలియలేదు. అతనికి అల్లాహ్ తాలా ఆఫ్రీకా వంటి సుదూర దేశాలలో ఉన్న ఒక దేశానికి పంపించి అక్కడ అతనికి మార్గదర్శకం చేశాడు.

అజ్బకిస్తాన్‌కు చెందిన ఆలిం బాబాయూ గారు ఉన్నారు. వారు ఇలా తెలిపారు. నేను ముస్లిం కుటుంబంలోనే జన్మించాను. నా వయస్సు ప్రస్తుతం 41 సంవత్సరాలు. అజ్బకిస్తాన్‌లోని తాష్ఖంద్ నగరానికి చెందినవాడిని నేను. ఖుర్ఆన్ కరీంను నేర్చుకోవడానికి ఉస్తాద్‌ను వెదికాను. ఈ క్రమంలో బాబుర్ జాన్ తో నాకు పరిచయం ఏర్పడింది. వారి నుండి స్వచ్ఛమైన ఇస్లాంను గూర్చి విన్నాను. వారి నుండే ఖుర్ఆన్ నేర్చుకున్నాను. వారు ఈ సత్యాన్ని స్వీకరించుటలో నాకు సహకరించారు. కావున ఈ భవదీయుడు బైఅత్ చేసి అహ్మదియ్యా జమాఅత్‌లో చేరినాడు. అల్లాహ్ తాలా వారికి ఖుర్ఆన్ కరీంను నేర్చుకోవడానికి ఒక అహ్మదీయుడిని ఉస్తాద్‌గా ఏర్పాటు చేశాడు. ఇలాంటి చాలా సంఘటనలు గలవు. ఇది అనుకోకుండా జరిగిన ఘటన కాదు. ప్రపంచంలో ఉన్నటువంటి అనేక దేశాలలో ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. గతంలో కూడ నేను ఇలాం టి ఒక ఘటనను ప్రస్తావించాను. ఇది అల్లాహ్ తాలా యొక్క ప్రత్యేక సహాయ సహకారాలకు గొప్ప నిదర్శనం.

మరల అజ్బకిస్తాన్ కు చెందిన మరొక వ్యక్తి అజీం ఔఫ్ గారి ఘటన. వారు ఇలా తెలిపారు. నేను ముసల్మాను కుటుంబంలోనే జన్మించాను. నాలుగు సంవత్సరాల క్రితం నుండి నేను క్రమం తప్పకుండా నమాజ్‌లు చదవడం ప్రారంభించాను. ఆ తరువాత ఖుర్ఆన్ కరీం అనువాదంను నేర్చుకున్నాను. ఒకరోజు ఒక రచనకు చెందిన కొంత భాగం నా వరకు చేరింది. అందులో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పేర్కొన్నారు. నా సమాజంలో ఎల్లప్పుడు సత్యంపై నడుచుకునే కొందరు ప్రజలు జన్మిస్తుంటారు. వారికి ఎవరు కూడ ఎలాంటి నష్టాన్ని కల్గించలేరు. ఈ పదాలు నా మనస్సులో నాటుకపోయాయి. మరల ఇలా తెలిపారు. ఇలాంటి వారిలోనే చేరిపోయేటట్లు చూడమని నేను నమాజ్‌లలో మరియు దుఆలలో అల్లాహ్‌తాలాతో దుఆలు చేయడం ప్రారంభించాను. ఆ తరువాత నాకు చాలా సమస్యలను ఎదుర్కొవలసి వచ్చింది. నన్ను పనిలో నుండి తీసివేశారు. అయినా కూడ నేను దుఆలు చేస్తూనే ఉన్నాను. ఆ తరువాత నాలో ఖుర్ఆన్ నేర్చుకోవాలనే బలమైన కోరిక కల్గింది. అల్లాహ్ తాలా నాకు ఉస్తాద్‌గా బాబూర్ గారితోనే పరిచయం చేశాడు. ఆ ఉస్తాద్ అహ్మదియ్యా జమాఅత్‌కు చెందినవారు. నాకు ఆ విషయం తెలియదు. ముందుగా నేను ఖుర్ఆన్ చదవడం నేర్చుకున్నాను. ఒకరోజు నేను కలలో ఖాన కాబాను చూశాను. దానికి దగ్గరగా వెళ్ళి చేతితో దానిని తాకాను. ఆ సమయంలో నేను వజూ చేసుకోలేదు కదా! అని గుర్తుకువచ్చింది. నేను వజూ చేసుకోవడానికి స్నానపు గదికి వెళ్ళాను. అంతలోనే మేలుకవ వచ్చింది.

**అహాదీస్ బోధనలు**

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **“ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు.”** (కంజూలుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్దీ, 38671)

దుఆ ఆశించువారు: ***Muhammad Nazeer Ahmad sb, Palakurthy, warangal, (Telangana)***

**అహాదీస్ బోధనలు**

**“ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణమేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను.” అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్)

దుఆ ఆశించువారు: ***Muhammad Vazeer Ahmad sb Babu, C.C.Kunta, Zila Mahboobnagar, (Telangana)***

మరల ఇలా తెలిపాడు. మొత్తానికి అహ్మదీ ఉస్తాద్ ద్వారా నా పాఠాలు మరియు బోధనల పరంపర కొనసాగుతూనే ఉన్నది. ఒకరోజు నేను వారిని మరియమ్మ కుమారుడైన ఏసు ఆకాశం నుండి దిగే ఆంశంను గూర్చి ప్రశ్నించాను. అందుకు వారు మరియమ్మ కుమారుడైన ఏసు చనిపోయారు కదా! మరియమ్మ కుమారుడైన ఏసు రూపంలో రావల్సిన మహ్దీ అవతరించారు అని చెప్పారు. ఆ తరువాత నేను అన్వేషణ ప్రారంభించాను. తెలుసుకున్నాను. కావున నేను నా ఉస్తాద్ తో ఆ మహ్దీ హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ (అ) గారు అని తెలుసుకున్నాను అని చెప్పాను. ఉస్తాద్ అతనికి ప్రచారం చేయలేదు. కేవలం ఇమాం మహ్దీ అవతరించారు, అన్వేషించుము అని మాత్రమే చెప్పారు. వారే ఇమాం మహ్దీం. మొత్తానికి అతను అన్వేషణ ప్రారంభించాడు. స్వయముగా ఇంటర్ నెట్ వంటి మాధ్యమాలలో అన్వేషించారు. కావున హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని (అ) గారే ఇమాం మహ్దీ అని తెలుసుకున్నారు. నేను నా ఉస్తాద్‌కు తెలుపగా వారు కూడ ఈ విషయాన్ని బలపర్చినారు. అనగా మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని అలైహిస్సలాం గారే మనం ఎదురు చూస్తున్న ఇమాం మహ్దీ అని తెలిపారు. మరల ఇలా తెలిపారు. అన్ని రకాల సంకేతాలు పూర్తిగావించబడినప్పటికి నేను ఇంకా ఇమాం మహ్దీ విషయంలో అనుమాన స్పదంగానే ఉన్నాను. ఆ తరువాత నా ఉస్తాద్ అహ్మదియ్య జమాఅత్‌ను గూర్చి తెలిపారు. ఆపై ఇలా అన్నారు. నేను కూడ ఆ జమాఅత్‌కు చెందినవాడనే. వారు అనగా అహ్మదియ్య జమాఅత్ సభ్యులు సంఖ్యా పరంగా కూడ చాలా తక్కువగా ఉన్నారనే విషయాన్ని మరియు నీలాంటి అనేక మంది ఇతర విద్యార్థులు నాకు ఉన్నారని కూడ తెలిపారు. ఆపై వారు తమ విద్యార్థులతో నన్ను కలిపించారు. మొత్తానికి వారు ఇలా తెలిపారు. నేను అన్వేషించాను. మరియు దుఆలు కూడ చేశాను. అన్వేషణల తరువాత అల్లాహ్ తాలా దుఆలను స్వీకరించుతాడు అనే విషయాన్ని నేను గ్రహించాను. ఆ తరువాత నేను బైఅత్ చేశాను.

అదే విధముగా అజ్బకిస్తాన్‌కు చెందిన మరొక వ్యక్తి ఘటన కూడ గలదు. వారి జాతి ప్రజలందరికి కూడ బైఅత్ చేయు భాగ్యము లభించింది. వారందరు గత సంవత్సరం బైఅత్ చేశారు.

మరల ఆఫ్రీకాకు చెందిన మరొక దేశపు నివేధిక గలదు. అక్కడి ముబల్లిఘ్ గారు ఇలా వ్రాసారు. వారు మరియు అక్కడి ప్రాంతీయ ముఅల్లిమ్ గారు జమాఅత్ యొక్క మీటింగ్ నుండి తిరిగి వస్తున్నారు. సాయంత్రం వేళ. ఇంకా చాలా దూరం ప్రయాణించవలసి ఉండెను. మార్గమధ్యలో ఒక గ్రామము ఉన్నది. ఆ గ్రామములో రోడ్డు ప్రక్కన చాలా మంది నిలబడి ఉన్నారు. వారు మమ్ములను ఆపారు. మాతో ఇలా అన్నారు. మీరు ఉదయం ఈ మార్గం నుండి వెళ్ళుచుండగా మేము మిమ్ములను చూశాము. మీరు తప్పకుండా ఈ మార్గంలోనే తిరిగి వస్తారని మేము నమ్మకంతో ఉన్నాము. మేము చాలా సమయం నుండి మీ కోసం ఎదురు చూస్తున్నాము. ఇక విషయానికి వచ్చినచో మీరు మా గ్రామ ప్రజల పట్ల కోపంగా ఉన్నారా?. మా చుట్టు ప్రక్కల అన్ని గ్రామాలలో మీ జమాఅత్ సభ్యులు ఉన్నారు. మీ జమాఅత్ ఉన్నది. మరియు మస్జిద్‌లు ఉన్నాయి. అయినా కూడ మీరు మా గ్రామానికి మీ జమాఅత్ సందేశాన్ని ఎందుకు అందించడం లేదు? అని అడిగారు. అప్పుడు మేము ఆ గ్రామంలోకి వెళ్ళాము. ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించాము. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన ఆ గ్రామ ప్రజలు బైఅత్ కూడ చేశారు. సత్యాన్ని అన్వేషించండి అని అల్లాహ్ తాలాయే స్వయముగా ప్రజల గుండెల్లో ప్రేరేపణలను కల్గిస్తున్నాడు.

మధ్య ఆఫ్రీకాకు చెందిన ముబల్లిఘ్ ఇంచార్జ్ ఇలా వ్రాసారు: నాగాలా గ్రామానికి చెందిన ఒక అహ్మదీయేతర ఇమాం ప్రచారం నిమిత్తం అహ్మదియ్య జమాఅత్ గ్రామానికి వచ్చాడు. మస్జిద్‌ను చూసి, దీనిని ఎవరు నిర్మించారు? అని అడిగాడు. అహ్మదీయులు నిర్మించారు అని గ్రామస్థులు చెప్పారు. మాషా అల్లాహ్ చాలా అందమైన మస్జిద్ ఇది అని అన్నాడు. రెండవ రోజు ఈ మౌల్వీ సాహెబ్ బాంగీలో ఉన్నటు వంటి సెంట్రల్ మిషన్ హౌజ్‌కు వచ్చాడు. ముబల్లిఘ్ గారిని జమాఅత్‌ను గూర్చి ప్రశ్నలు అడుగగా, జవాబులు ఇచ్చారు. చివరికి అతడు ముబల్లిగ్ గారిని మీ జమాఅత్‌లో ఏ విధముగా చేరుతారు? అని ప్రశ్నించాడు. అందుకు ముబల్లిఘ్ గారు విశ్వాసం మనస్సుకు సంబంధించింది. ఒకవేళ మీరు జమాఅత్ సిద్ధాంతాలతో ఏకీభవించినచో మీ మనస్సు అహ్మదియ్యత్‌ను స్వీకరించినట్లే. కాని మా వద్ద బైఅత్ ఫారం ఉన్నది. అందులో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు 10 నిబంధనలను పొందుపరిచారు. వాటిని మీరు చదువుకోండి అని సమాధానం ఇచ్చి బైఅత్ ఫారంను అందించగా వారు దానిని చదువుకున్నారు. వారు ఆ నిబంధనలను చదువుతుండగానే వారి కన్నుల నుండి కన్నీరు కారసాగాయి. ఎందుకు ఏడుస్తున్నారు? అని వారిని అడుగగా, నేను కూడ నన్ను నేను ధార్మిక పండితుడిని భావించుకునేవాడిని. ఇతర మౌల్వీల ద్వారా జమాఅత్‌ను గూర్చి చాలా చెడుగా విన్నాను. ఈ బైఅత్ ఫారంలోని 10 నిబంధనలను చదువుతుండగా నాకు గత జీవితం పట్ల అయిష్టం ఏర్పడుతుంది. గతంలో నేను జమాఅత్‌ను గూర్చి జమాఅత్ బోధనలను గూర్చి చెడుగా అర్థం చేసుకున్నాను. అందుకే నేను నా భావోద్వేగాలను అదుపుచేసుకోలే పోతున్నాను. ఈ బైఅత్ ఫారంను చదివిన తరువాత అహ్మదియ్య జమాఅత్ స్వచ్ఛమైనదని, నిఖ్ఖార్సైన జమాఅత్ అని, వీరి మస్జిద్ కూడ ఖిబ్లావైపును సూచిస్తాయని, మేము చదివిన విధముగానే జమాఅత్ సభ్యులు నమాజ్‌లు చదువుతారని, మేము చదువే ఖుర్‌ఆన్‌నే అహ్మదీయులు చదువుతారని తెలుసుకున్నాను. కావున ఈ రోజు నేను మనస్ఫూర్తిగా అహ్మదియ్య జమాఅత్‌ను స్వీకరిస్తున్నాను అని సమాధానం ఇచ్చాడు. మొత్తానికి వారికి మరికొన్ని పుస్తకాలను చదువుకోవడానికి ఇచ్చాము. అందుకు వారు నేను ఈ పుస్తకాలను చదివి మౌల్వీ నోరు మూయిస్తాను అని అన్నారు.

అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జమాఅత్‌ను ఏ విధముగా అభివృద్ధి చేస్తున్నాడు, విశ్వసించువారి సంఖ్యను ఏ విధముగా పెంచుతున్నాడో చూడండి.

గాయానాకు చెందిన ముబల్లిఘ్ గారు ఇలా వ్రాసారు: లిండన్ జమాఅత్‌లో క్రమం తప్పకుండా బుక్‌స్టాల్‌ను మరియు ప్రజలకు లిఫ్‌లెట్స్‌ను పంచిపెట్టే కార్యక్రమాలు కొనసాగుతుంటాయి. ఒకరోజు ఒక వ్యక్తి ఫోన్ చేసి నేను మీ లీఫ్‌లెట్‌ను చూశాను. మా ఇంటి దగ్గరే మీ నమాజ్ సెంటర్ ఉన్న విషయం కూడ ఇప్పుడే తెలుసుకున్నాను అని అన్నాడు. ఆ తరువాత శుక్రవారం రోజు జుమా నమాజ్‌కు కూడ వచ్చాడు. వారు ఇలా తెలిపారు. నేను గత రెండు సంవత్సరాలుగా ముసల్మానుడిని. కాని నాకు ఖుర్‌ఆన్ చదవడం రాదు, నమాజ్ చేసే విధానంను నేర్చుకోలేదు. కావున మీరు నాకు నేర్పించండి. అందుకు ముబల్లిఘ్ గారు రండి అని అన్నారు. ఆ తరువాత చాలా జాగ్రతలను కూడ తీసుకున్నారు. ఎందుకనగా అక్కడ చాలా మంది తప్పుడు ప్రజలు ఉంటారు. కొందరు అడుక్కొవడం కోసం వస్తుంటారు. మొత్తానికి వారు ఇలా అన్నారు. ఒకవేళ మీరు ధర్మమును గూర్చి తెలుసుకోవాలనుకుంటే రండి!. మీకు కూడ తెలుస్తుంది. అందుకు ఆ వ్యక్తి క్రమం తప్పకుండా వచ్చేవాడు. ఖుర్‌ఆన్ కరీం నేర్చుకున్నాడు. చాలా కాలం వరకు నేర్చుకోవడానికి వచ్చినా కూడ ఇప్పటి వరకు ఎలాంటి సహాయంను అడగలేదు. కావున అతనికి ధర్మం పట్ల చాలా శ్రద్ధ ఉన్నదని గ్రహించాను. అలా వారికి జమాఅత్‌ను గూర్చి పరిచయం చేశాము. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఫోటోను కూడచూపించాము. అతడు బైఅత్ కూడ చేశాడు. అతనికి ఇస్లామీయ నామకరణం చేశాము. ఆ తరువాత కొంత కాలానికి ముఅల్లిమ్ కావాలనే ఆకాంక్షను బయటపెట్టారు. నేను జమాఅత్ ముఅల్లిమ్‌గా సేవలందిస్తాను అని అన్నారు. మొత్తానికి అక్కడి జమాఅత్ నన్ను అడిగింది. నేను వారికి అనుమతినిచ్చాను. ఒకవేళ పూర్తి శ్రద్ధ ఉన్నట్లైయితే ముఅల్లిమ్ గా సేవలు తీసుకోండి. శిక్షణ ఇవ్వండి. అల్లాహ్ తాలా దయ వలన ఇప్పుడు వారికి శిక్షణను ఇచ్చారు. నమాజ్ కూడ పూర్తిగా నేర్చుకున్నాడు. జుమా నమాజ్ చదువిస్తాడు. జుమా ప్రసంగం ఇస్తాడు. ఖుర్‌ఆన్ కరీం బోధనలను, తఫ్సీర్‌ను చదివి పాఠాలు కూడ చెబుతుంటాడు. మరల ఇలా

| వర్తమాన ఖలీఫా వాఖ్యములు | "అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గె ఆందోళన కూడ దూరం కాదు. " (జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*


సాబిర్ బుర్ఖా హౌజ్ ఖాదియాన్



SABIR BURQA HOUSE
ALL TYPES OF READYMADE BURQA
ఫోన్ ద్వారా ఆర్డర్లు పంపినచో బుర్ఖాలు కొరియర్ ద్వారా కూడా పంపబడును
CIVIL LINES ROAD, OPP: FOUR STORY QADIAN
CONTACT NO:98884 45694 (SABIR AHMAD)

తెలిపారు. వారు బైఅత్ చేసిన కొంత కాలానికి నమాజ్ సెంటర్‌లో ఒక ప్రదర్శనను ఏర్పాటు చేశారు. అందులో ఆ ముఅల్లిమ్ గారి తల్లిదండ్రులు కూడ వచ్చారు. వారి తండ్రి ఇస్లాంకు బద్ధ శత్రువు. కాని వారి తల్లి మాత్రం గతంలో ఇస్లాం పట్ల ఆసక్తి కనబర్చినట్లు తెలిపారు. ప్రత్యేకించి వారికి మహిళలు ముసుగు ధరించడం చాలా బాగా నచ్చేదని తెలిపారు. అందువలనే వారి తల్లికూడ ఆసక్తి ఏర్పడింది. మొత్తానికి ఆ యువకుడికి అనగా ముఅల్లిమ్‌తో మీరు మీ తల్లిదండ్రులకు కూడ జమాఅత్‌ను గూర్చి తెలియజేయుము. తద్వారా వారు కూడ అహ్మదియ్యత్‌లో చేరుతారు, వారికి కూడ ఇస్లామీయ బోధనలు నేర్పించవచ్చును అని తెలిపాము. అందుకు ఆ ముఅల్లిమ్ గారు వారు వారి ధార్మిక విషయంలో చాలా కఠినముగా ఉన్నారు.నా తల్లి చర్చికి వెళ్ళుతుంది. బాప్తిస్మం తీసుకున్నది. అని సమాధానం ఇచ్చారు. అందుకు మేము వారి కోసం దుఆ చేస్తాము అని చెప్పాము. వారు కూడ అల్లాహ్ తాలా వారి మనస్సులను ఇస్లాం వైపు మళ్ళించమని తమ తల్లిదండ్రుల కోసం దుఆలు చేయమని, కోరారు. మరల ఇలా అన్నారు. ఒకరోజు స్వయముగా వారి తల్లి వారిని ప్రశ్నించడం మొదలు పెట్టింది. ఆ తరువాత జుమా నమాజ్ రావడం ప్రారంభించింది. ఒకరోజు అకస్మత్తుగా వచ్చి బైఅత్ చేస్తాను అని తెలిపారు. అలా వారి తల్లి జమాఅత్‌లో చేరినారు. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన ప్రజలు జమాఅత్‌లో చేరుతున్నారు. ప్రతి జుమాకు వస్తుంటారు. నమాజ్‌లు కూడ చేస్తున్నారు. జమాఅత్‌లో చేరిన తరువాత వారి ఆరోగ్య విషయంలో మరియు ధనములో చాలా శుభములు కలిగాయని కూడ వారు అంగీకరించారు. ఈ శుభములు వారికి క్రైస్తవ ధర్మంలో లభించలేదు. ఇప్పుడు ముఅల్లిమ్ గారి తల్లిగారు క్రమం తప్పకుండా ఎంటిఏను చూస్తుంటారు.

మొత్తానికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో అల్లాహ్ చేసిన వాగ్దానాలు నేరవేర్చిన కొన్ని ఘటనలను గూర్చి మీ ముందు ప్రస్తావించాను. ఇలాంటి ఘటనలు చాలా ఉన్నాయి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ముందే తెల్పినట్లుగా వ్యతిరేకులు తమ శక్తి సామర్థ్యంల మేరకు ప్రయత్నిస్తున్నారు. కాని మరోవైపు అల్లాహ్ తాలా ప్రపంచంలోని అన్ని దేశాలలో జమాఅత్‌ను అభివృద్ధి చేస్తున్నాడు. నూతన మార్గాలను తెరుస్తున్నాడు. ఇలాంటి పరిస్థితులలో మనం అల్లాహ్ తాలాకు కృతజ్ఞతలు తెల్పుకుంటూ మనలను మన స్థితిగతులను గూర్చి పరిశీలించుకోవాలి. తమ విశ్వాసాలను పటిష్టం చేసుకోవడానికి ప్రయత్నించాలి. తమ ఆచరణాత్మక వ్యవహారాలను చక్కదిద్దుకోవాలి. కష్టాలు వస్తుంటాయి. కాని చివరికి మాత్రం అల్లాహ్ తాలా స్థాపించిన జమాఅత్‌యే విజయాన్ని సాధిస్తుంది అనే సత్యాన్ని తమ పిల్లలకు అర్థమయ్యేలా చెప్పాలి. అందుకే ఎన్నడు కూడ తమ విశ్వాసాలలో ఎలాంటి ప్రకంపనాలు రాకుండా చూసుకోవాలి. అల్లాహ్ తాలా నూతన అహ్మదీయులకు మరియు పురాతన అహ్మదీయులకు అందరికి నిలకడను అనుగ్రహించుగాకా!. వారి విశ్వాసాలను, నమ్మకాలను పెంచుగాకా!.


ఇప్పుడు నేను కొంత మంది మృతులను గూర్చి ప్రస్తావించిన తరువాత వారి పరోక్ష జనాజ నమాజ్‌ను చదువించుతాను. మొదటి ప్రస్తావన పర్వీన్ అఖ్తర్ సాహెబా గారిది వీరు క్రీ॥శే॥ గులాం ఖాదిర్ సాహెబ్ గారి భార్య. 90 సంవత్సరాల వయస్సులో కొన్ని రోజుల క్రితం మృతి చెందినారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజీవూన్. వీరికి ముగ్గురు కుమారులు, నలుగురు కుమార్తేలున్నారు. ఒక కుమారుడు ఆరీఫ్ మహ్మూద్ గారు బెనీన్‌లో ముబల్లిఘ్‌గా సేవలందిస్తున్నారు. జమాఅత్ సేవలో ఉన్నందున వారి తల్లిగారి జనాజలో కూడ పాల్గొనలేక పోయారు.

ముబల్లిఘ్ గారైన ఆరిఫ్ మహ్మూద్ గారు ఇలా వ్రాసారు: వారి తల్లిగారి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అనుచరులైన హజ్రత్ చౌద్రీ ఇమాం దీన్ సాహెబ్ చౌహాన్ గారి మనుమరాలు. మరియు ముఅల్లిమ్‌గా సేవలందించిన గులాం అహ్మద్ గారి కుమార్తే. ఖాదియాన్‌లో జన్మించారు. ప్రాథమిక విధ్యను ఖాదియాన్‌లోనే నేర్చుకున్నారు. మరల ఇలా తెలిపారు. మా తల్లిగారు బాల్యంలో ఎక్కువ సమాయాన్ని హజ్రత్ అమ్మాఁ జాన్ రజియల్లాహ్ అన్హా గారి సాన్నిహిత్యంలో మరియు వారికి సేవ చేసుకుంటూ గడిపారని, అలా హజ్రత్ అమ్మాఁ జాన్ రజియల్లాహ్ తాలా అన్హు గారి పర్యవేక్షణలో క్రమశిక్షణ పొందారని స్వయముగా మా తల్లిగారే చెప్పారు. అలా మా తల్లిగారు ధార్మిక విద్య, ఖుర్ఆన్ చదవడం వంటివి హజ్రత్ అమ్మాజాన్ రజి ద్వారనే నేర్చుకున్నారు. ఎక్కువ సమయం హజ్రత్ అమ్మాజాన్‌కు సేవ చేయడంలోనే గడిపేవారు. మరల ఇలా తెలిపారు. తమ జీవిత సంఘటనలన్నియు నిద్రపోవడానికి ముందు మాకు చెప్పేవారు. కొన్ని సార్లు ఇలా చెప్పారు. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి హజ్రత్ అమ్మాజాన్ రజిను చూడడానికి వచ్చినప్పుడు నేను హజ్రత్ అమ్మాజాన్ రజి సేవ చేస్తున్న దృశ్యాలను చూసి నీవు నీ పవిత్రమైన జీవనతోడు కోసం దుఆలు చేసుకోమ్మని సూచించేవారు. మరల ఇలా తెలిపారు. వారి అనగా మా తల్లిగారి వివాహం జరిగిన కొన్ని రోజుల తరువాత 1953లో పరిస్థితులు దుర్భరముగా మారిపోయాయి. గ్రామాలలో ఉన్నటు వంటి ప్రజలు బలహీనతలను చూపించారు. కాని అల్లాహ్ తాలా అనుగ్రహం వలన మా తల్లిగారు జమాఅత్‌తో పటిష్టంగా ఉంటూ, వారి భర్తను కూడ విశ్వాస పరంగా పటిష్టం చేశారు. ఆ తరువాత వారు ఒక మౌల్వీ ద్వారా ఖుర్ఆన్ కరీంను చదవడం, నమాజ్‌లను మరియు సూరాలను నేర్చుకోవడం ప్రారంభించారు. అలా వారు తమ ప్రాంతంలో ఒక చిన్న మస్జిద్‌ను నిర్మించుకున్నారు. ఆపై వారు జమాఅత్ పరంగా ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేసుకున్నారు.

వారి పెద్ద కుమారుడు ఖాలిద్ మహ్మూద్ సైన్యంలో ఉన్నారు. వారు ఇలా వ్రాసారు: ధార్మికతకు ప్రాపంచికతపై ప్రాధాన్యతను ఇచ్చేవారు. మాతో కూడ మీరు ధర్మానికి ప్రాపంచికతపై ప్రాధాన్యతను ఇవ్వండి, పటిష్టముగా ఉండండి. ప్రాపంచిక వ్యవహారాలన్ని వాటికి అవే సర్దుకపోతాయి అని అనేవారు. మరల ఇలా తెలిపారు. బాల్యం నుండే మాకు నమాజ్‌లు చదువే అలవాటు చేశారు. మాకు కొద్ది దూరంలోనే మస్జిద్ ఉన్నందున ఫజర్ నమాజ్ కోసం మమ్ములను మా తల్లిగారే మస్జిద్‌లో వదిలివేసి వచ్చేవారు. మా విధిలో ఉన్నటు వంటి అనేక మంది అహ్మదీయేతర మహిళలకు కూడ ఖుర్ఆన్ చదవడం, వ్రాయడం నేర్పేవారు. ఇప్పుడు అక్కడ ఖుర్ఆన్ కరీంను నేర్పించలేము. కాని గతంలో మాత్రం అహ్మదీయేతరులు కూడ అహ్మదీయుల వద్ద ఖుర్ఆన్ నేర్చుకునేవారు.

మరల వారి కుమారుడు బహుశా కుమార్తే కూడ వ్రాసారు: సాధారణముగా గ్రామాలలో పిల్లలకు చదువు నేర్పించాలనే సాంప్రదాయం ఉండదు. కూతురు చదువు వయస్సుకు రాగానే స్కూల్‌కు పంపించగా, తాతాగారు అభ్యంతరం చెప్పారు. వారు చాలా గౌరవంగా, పదే పదే ప్రయత్నించి చివరికి ఒప్పించారు. చదువు నేర్పించారు. జమాఅత్ లిటరేచర్ చదవడం మరియు తమ పిల్లలకు క్రమశిక్షణ ఇచ్చే స్థాయి వరకైన పిల్లలకు చదువులు నేర్పించాలని వారు భావించేవారు.

రషీద్ అహ్మద్ గారు మాంగో ప్రాంతంలో పనిచేసేవారు. వారు ఇలా వ్రాసారు. మా డేహ్‌రీ వారి డెహ్‌రీకి సమీపంలోనే ఉన్నది. మేము వారిని చూసే అహ్మదియ్యత్‌ను స్వీకరించాము. కాని నమాజ్ వైపు మాకు శ్రద్ధ ఉండేది కాదు. వారు డేహ్‌రీ వద్దకు వచ్చిన ప్రతిసారి మా అందరికి నమాజ్‌ను గూర్చినచ్చజెప్పేవారు. మేము మస్జిద్ దూరంలో ఉన్నది అని సాకు చెప్పేవారము. అందుకు వారు మౌనంగా వెళ్ళిపోయేవారు. మరల ఇలా తెలిపారు. వారు పొలం నుండి మట్టిని నెత్తిమీద పెట్టుకొని డెహ్‌రీకి తీసుకవచ్చేవారు. ఇలా మట్టిని సుమారు ఒక వారం రోజుల పాటుగా తీసుకవచ్చారు. ఆ మట్టితో డేహ్‌రీలోనే పశ్చిమం వైపు ఒక మిద్దెను తయారు చేశారు. దానికి రెండు చేతుల దూరంలో నలువైపుల గోడను నిర్మించారు. ఆ తరువాత ఆ ప్రాంతాన్ని పూర్తిగా చదును చేసి, పరిశుభ్రముగా చేశారు. ఆ తరువాత ఇంటి నుండి మందమైన దుప్పట్లను తీసుకవచ్చి అక్కడ పరిచారు. ఆపై వారితో మీరు మస్జిద్ దూరంగా ఉన్నదని సమాధానం ఇచ్చేవారు కదా. ఇప్పుడు మా డేహ్‌రీలోనే మస్జిద్‌ను ఏర్పాటు చేశాము. మీరు అక్కడికి వచ్చి సామూహికముగా నమాజ్ చదువుకోవచ్చును, ఇకపై ఎలాంటి అలసత్వంను ప్రదర్శించకూడదు అని తెలిపారు. మరల ఇలా తెలిపారు. ఇది సత్యం. వారు మమ్ములను నమాజ్ సల్పేవారిగా తీర్చిదిద్దినారు. ఇది ఆ మహోన్నతురాలి





అత్యున్నతమైన ఆదర్శం. ఇతరులను ఆకర్షిస్తుంది. ఎవరైన ఏదైన సాకును చూపినచో తమ నడవడిక ద్వారా వారిని ఆచరించేటట్లు చేయడం గొప్ప విషయం.

మరల వారి కుమార్తె ఇలా వ్రాసారు: సహనం మరియు ఓర్పువారిలో ఉన్నది. మమ్ములను కూడ సహనంతో , ఓర్పుతో వ్యవహరించమని సూచించేవారు. సహనంను ఎన్నడు వదిలివేయకూడదు, అత్తంటివారికి వెళ్ళిన తరువాత పొదుపును అలవాటు చేసుకో, అల్లాహ్ ఆకాంక్ష మేరకు సంతృప్తిని కల్గియుండుము. క్రమం తప్పకుండా నమాజ్‌లను చదువుము. మీ పిల్లలను కూడ నమాజ్ చదవడంను అలవాటు చేయుము . వాటి వలన అల్లాహ్ తాలా సంపదను వృద్ధి చేస్తాడు అని హజ్రత్ అమ్మాం జాన్ రజియల్లాహ్ తాలా అన్‌హా గారు నేర్పిన విషయాలను ఎల్లప్పుడు గుర్తుంచుకోనుము అని చెప్పేవారు.

మురబ్బీగా సేవలందిస్తున్న వారి కుమారుడు ఇలా తెలిపారు. నేను జామిఅలో చేరినప్పుడు మా తల్లి నాతో ఇలా అన్నారు. కుమారుడా! చదువులో ఉన్నత స్థానం రాకపోయిన పర్వాలేదు కాని వర్తమాన ఇమాంను అనుసరించడంలో ఉన్నత స్థాయికి చేరుకోవడానికి ప్రయత్నించుము. అల్లాహ్ తాలా మృతురాలిని కరుణించుగాకా!, మన్నించుగాకా!. వారి స్థాయి మరియు అంతస్థులను పెంచుగాకా!, వారి దుఆలను వారి సంతానానికి వర్తించేలా చేయ్యుగాకా!.

రెండవ జనాజ ముంతాజ్ వసీం సాహెబా గారిది. వీరు క్రీ॥ శే॥ చౌద్రీ వసీం అహ్మద్ నాసిర్ ఘటియాలియాం గారి శ్రీమతి. కొన్ని రోజుల క్రితం వీరు మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. వీరి కుమారుడు కూడ ప్రస్తుతం జాంబీయాలో ముబల్లిఘ్‌గా సేవలందిస్తున్నారు.

మృతురాలు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ప్రముఖ అనుచరులైన హజ్రత్ మియాం చిరాఘ్ దీన్ రజియల్లాహ్ తాలా అన్‌హు భూస్వామి లాహోర్‌కు చెందిన కుటుంబానికి చెందినవారు. వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అనుచరులైన హజ్రత్ మియాం అబ్దుర్రషీద్ రజియల్లాహ్ అన్‌హూ గారి మునిమనవరాలు. మరియు హజ్రత్ హకీం ముహమ్మద్ హుస్సేన్ రజియల్లాహ్ తాలా అన్‌హు మరియు మర్హమే ఈసాగా ప్రఖ్యాతి గాంచిన వారి కుమారుడి మనుమరాలు. మృతురాలు ఎంతో సంతోషస్వభావం గలవారు, సున్నితత్వం, పేదల పెన్నిధి, ఆప్యాయత అనురాగాలను పంచే మహోన్నతురాలు. ప్రతి ఒక్కరు వారి సుగుణాలను కొనియాడేవారు. ఖిలాఫత్ మరియు జమాఅత్ వ్యవస్థలను గౌరవించేవారు. ఎల్లప్పుడు దుఆల కోసం లేఖలు వ్రాస్తుండేవారు. ఇతరులను కూడ దుఆల కోసం లేఖలు వ్రాయమని ప్రోత్సహించేవారు. క్రమం తప్పకుండా నమాజ్‌లను చదువేవారు. ఖుర్ఆన్ కరీం పారయణం చేసేవారు, చివరి వయస్సు వరకు చందాలను చెల్లించుటలో క్రమబద్ధతను పాటించారు. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన బి.ఏ ఫాజిల్ చేశారు. మరల ఇలా తెలిపారు. మా తండ్రిగారు పదవి విరమణ పొందిన తరువాత కరాచి నుండి గ్రామానికి వెళ్ళినప్పుడు ఆ గ్రామంలో కూడ బాలబాలికలకు ఖాయిదా మరియు ఖుర్ఆన్ కరీంను చదవడం, వ్రాయడం నేర్పేవారు. ఇవియే గాకుండా ధార్మిక విద్యతో పాటు ప్రాపంచిక విద్యను కూడ నేర్పించేవారు. చాలా కాలం పాటు అనారోగ్యముతో ఉండేవారు. కాని చాలా సహనంను వహిస్తూ తమ అనారోగ్యాన్ని భరించారు. ఎలాంటి ఫిర్యాదులు, అయిష్టతను వ్యక్తపర్చలేదు. మురబ్బి గారు ఇలా వ్రాసారు. పెద్ద వయస్సు వారైన కూడ ఏదైన పొరపాటు జరిగినచో వెంటనే క్షమాపణలు కోరేవారు. వారి ఇద్దరు కుమారులు జీవితాలను అంకితం చేశారు. ఎంతో సంతోషంగా వారు తమ పిల్లలను అంకితం చేశారు. పిల్లలు అంకితం చేశారనే విషయాన్ని కూడ చాలా గర్వముగా భావించేవారు. వారి తండ్రిగారు రెండు వివాహాలు చేసుకున్నారు. మొదటి తల్లి మృతి చెందిన తరువాత వారి పిల్లలను కూడ స్వంత పిల్లల వలే చూసుకున్నారు. ఏనాడు కూడ వారికి తల్లి లేని లోటును రానివ్వలేదు. వీరు జేంబియాకు వెళుచున్నప్పుడు చాలా దుఆలు చేసి వారిని పంపించారు. మరల ఇలా తెలిపారు. కొన్ని రోజుల ముందు నేను వారిని కలవడానికి వెళ్ళాను. తిరిగి వస్తుండగా అల్లాహ్ తాలా నిన్ను కాపాడుగాకా! అని దుఆ చేశారు. బహుశా మనం మరల కలుసుకోక పోవచ్చును అని కూడ అన్నారు. 5గురు కుమారులు 1 కుమార్తెను జ్ఞాపకంగా వదిలారు. ఇద్దరు కుమారులు అల్లాహ్ తాలా అనుగ్రహం వలన జమాఅత్‌కు అంకితం అయ్యారు. నసీర్ అహ్మద్ గారు వఖ్ఫేజదీద్ ముఅల్లిమ్, రెండవ కుమారుడు జేంబియాలో ముబల్లిగ్‌గా సేవలందిస్తున్నారు. వీరు విదేశాలలో ఉన్నందున జనాజలో పాల్గొనలేక పోయారు. అల్లాహ్ తాలా మృతురాలిని కరుణించుగాకా!. మన్నించుగాకా!, వారి దుఆలను వారి సంతానం హక్కులో నెరవేర్చుగాకా!.

మూడవ ప్రస్తావన బ్రిగేడియర్ మునవ్వర్ అహ్మద్ రానా గారిది. వీరు రావల్పిండి జమాఅత్ జిల్లా జనరల్ సెక్రటరిగా సేవలందించారు. కొన్ని రోజుల క్రితం మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. వారి కుటుంబంలో అహ్మదియ్యత్ వారి తాతాగారైన మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అనుచరులైన చౌద్రీ గులాం అహ్మద్ అడ్వకేట్ గారి ద్వారా వచ్చింది. వీరు 1971లో పాకిస్తాన్ ఆర్మీలో కమీష్నర్‌గా సెలక్ట్ అయ్యారు. వారు ఉద్యోగం చేస్తున్న సమయంలో జమాఅత్‌తో వారికి చాలా ఎక్కువ అనుబంధం ఏర్పండింది. ఉద్యోగంలో ఉన్నప్పుడు వారు వెళ్ళిన ప్రతిచోట వారి ఇంటిని నమాజ్ సెంటర్‌గా ఇచ్చేవారు. జమాఅత్ పట్ల అమితమైన ప్రేమాభిమానాలున్నాయి. అమారత్ కెంట్ మరియు జిల్లా రావల్పిండిలో వారికి అనేక విధాలుగా సేవ చేయు భాగ్యం లభించింది. చాలా కృషితో, శ్రద్ధతో జమాఅత్‌కు సేవలందించేవారు. ఎంతో సంతోషంగా, విధేయతతో, వినయంతో తమ తోటివారితో వ్యవహరించేవారు. తమ పదవిదారుల పట్ల విధేయతను చూపేవారు. ఖిలాఫత్ పట్ల అమితమైన ప్రేమాభిమానాలు ఉన్నాయి. ప్రతి ప్రకటనకు స్పందించేవారు. పేదలకు సహాయంను అందించేవారు. కష్టాలలో ఉన్నవారికిఎల్లప్పుడు చేయుతను అందించేవారు. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన వసియ్యత్ చేశారు. వారి జ్ఞాపకార్థం వారి వృద్ధురాలైన తల్లి, మరియు సలీమా ఖుర్షీదా సాహెబా మరియు ఇద్దరు భార్యలు, 5గురు సంతానంను వదిలి వేశారు. సంతానంలో 4గురు కుమార్తెలు, ఒక్క కుమారుడు ఉన్నారు. అల్లాహ్ తాలా వారిని మన్నించుగాకా!, వారిని కరుణించుగాకా!.

చివరి ప్రస్తావన గ్రూప్ క్యాప్టెన్ రీటైర్డు అబ్దుష్షకూర్ మాలిక్ గారిది. ప్రస్తుతం వీరు అమెరికాలోని డెలీస్‌లో ఉన్నారు. అక్కడ కొన్ని రోజుల క్రితం వీరు మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. వీరి తల్లిగారి తండ్రి గులాం నబీ షేక్ గారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అనుచరులు. వారి ద్వారానే వారి స్వగ్రామమైన నౌషాలో కూడ జమాఅత్ స్థాపన జరిగింది. మృతుడు పాకిస్తాన్ ఏయిర్ ఫోర్స్‌లో ఇంజనీయర్‌గా పని చేశారు. ఆ తరువాత గ్రూప్ క్యాప్టెన్‌గా సేవలందించు భాగ్యాన్ని కూడ పొందారు. 15 సంవత్సరాల వరకు రావల్పిండిలో, నాయబ్ అమీర్ గా సేవలందించారు. ఈ కాలంలో అనేక మంది జమాఅత్ దైవద్రోహుల వ్యాఖ్యాలను అనుసరించారు. ఖిలాఫత్ పట్ల చాలా అనుబంధం గలదు. ఏయిర్‌ఫోర్స్‌లో ఉద్యోగం చేస్తున్న సమయంలో జమాఅత్ వలన వారు వ్యతిరేకత ఎదురైనా కూడ వారు ఎంతో ధైర్యముగా ఆ వ్యతిరేకతను ఎదురుకున్నారు. జమాఅత్ గుర్తింపును నిలబెట్టారు. రిటైర్డు మెంట్ తరువాత వారు తమ జీవితాన్ని జమాఅత్‌కు అంకితం చేశారు. జమాఅత్ వ్యవస్థలు మరియు ఖిలాఫత్ పట్ల చాలా ఉన్నతమైన ఆదర్శవంతమైన విధేయతను ప్రదర్శించేవారు. పగలైనా, రాత్రి అయినా అమీర్ జమాఅత్ ఎప్పుడు పిలిచినా కూడ వెంటనే చేరుకునే వారు. ఎన్నడు కూడ ఎలాంటి సాకును చూపలేదు. నమాజ్‌లను , ఉపవాసాలను క్రమం తప్పకుండా పాటించేవారు. ప్రతి ఒక్కరితో ప్రేమానురాగాలతో వ్యవహరించే వారు. చాలా మంచి ప్రభావాన్ని చూపించేవారు.

వారి కుమార్తె షాజియా సొహెల్ గారు ఇలా వ్రాసారు. మా తండ్రి గారు ఎక్కువ సమయాన్ని జమాఅత్ సేవల కోసం ఖర్చుచేసేవారు. వారు ఎక్కడ ఉన్నా కూడ వారికి ఇష్టమైన పని నమాజ్ సల్పడం మరియు జమాఅత్‌కు సేవలందించడం. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన ఎల్లప్పుడు దుఆలు ఆమోదం పొందిన సంఘటనలను వినిపించేవారు. ఎల్లప్పుడు పిల్లలను తమ వెంట కూర్చోబెట్టుకునేవారు. అల్లాహ్ తాలా అహ్మదీయుల పట్ల ఏ విధముగా వ్యవహరిస్తాడు , అల్లాహ్ తాలా



Love for All Hatred for None
99493-56387
Prop:Muhammad Saleem
MASROOR HOTEL
TEA,TIFFIN,MEALS,CHICKEN-BIRYANI,FAST-FOOD AVAILABLE HERE
Near Naidu Petrol Pump, Khammam Rd. Warangal (Telengana)
Mohammad Saleem (Naib Ameer Zila Jamat Ahmadiyya Warangal (Telengana)


**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**
**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**
**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలవు).**

అహ్మదీయులను ఎలా కాపాడుతాడు? అనే సంఘటనలను గూర్చి తెలిపేవారు. మా తండ్రిగారు మమ్ములను ప్రతి ముఖ్యమైన పనిని ప్రారంభించడానికి ముందు వర్తమాన ఖలీఫాకు లేఖలు వ్రాయాలని సూచించేవారు. ప్రతి విషయాన్ని హుజూర్ కు వ్రాయండి అని తెలిపేవారు. అల్లాహ్‌పై పూర్తి నమ్మకాన్ని కల్గియుండడం వారి ప్రత్యేక గుర్తింపు. దేవుని ప్రీతి ముందు ఎల్లప్పుడు తల వంచేవారు. మా వద్దకు ఎప్పుడు నగదు వచ్చినా కూడ ముందు అందులో నుండి చందాను చెల్లించండి అని మాకు బాల్యం నుండే నేర్పించారు.త ద్వారా అట్టి నగదులో మరియు ఆధాయంలో శుభములు కల్గుతాయని, పవిత్రత కూడ అలవాటు అవుతుందని చెప్పేవారు. మృతుడు, వసియ్యత్ చేశాడు. వారి జ్ఞాపకార్థం 3 గురు కుమార్తెలు, ఒక కుమారుడు గలరు. వారి కుమారుడు డాక్టర్ అమీర్ గారు అమెరికాలో డాక్టర్‌గా సేవలందిస్తున్నారు. జమాఅత్‌కు వారు సేవలందిస్తున్నారు. అల్లాహ్ తాలా మృతుడిని కరుణించుగాకా!, మన్నించుగాకా! వారి స్థాయిని అంతస్థులను పెంచుగాకా!. వారి దుఆలను వారి సంతానం హక్కులో నెరవేర్చుగాకా!. (ఆమీన్)

---

(2వ పేజి తరువాత )

ఒక విధముగా చూసినచో వారందరు ఈ ప్రపంచాన్ని వీడివెళ్ళిపోయినట్లుగా అనిపిస్తుంది. నా ప్రాణాలను అరచేతిలో పట్టుకున్నా ఆ సర్వశక్తివంతుడైన అల్లాహ్ ప్రమాణం. ఒకవేళ ఏ ఫాద్రీ అయినా నాతో పోటి పడుటకు నావైపు శ్రద్ధ చూపించినా కూడ అల్లాహ్ తాలా అతనిని చాలా ఘోరముగా అతనిని ఓడించి అవమానించును. మరెవరికి సాటిరాని విధముగా అతనిని శిక్షించును. నేను ప్రదర్శించే సంకేతాల వలే వ్యతిరేకులు కూడ తమ కల్పిత దేవుని శక్తి, సామర్థ్యములను ప్రదర్శించుటకు వారికి ఎలాంటి మహత్యములు ఇవ్వబడవు. నా కోసం అల్లాహ్ ఆకాశం నుండి మరియు పాతాళం నుండి సంకేతాల వర్షాన్ని కురిపించును. ఇలాంటి శుభములు అన్య మతస్థులకు అనుగ్రహించబడలేదని నేను సత్యాన్ని చెబుతున్నాను. కావున ఈ భూమండలంపై తూర్పు నుండి పశ్చిమం వరకు ఉన్న దేశాలలో ఏ ఒక్క ఫాద్రీ అయినా నాకు పోటిగా దేవుని సంకేతాలను చూపించుటకు సిద్ధముగా ఉన్నాడా?. మేము ఈ మైదానంను జయించాము. మాతో పోటి పడుటకు ఏ ఒక్కరికి కూడ ఏ మాత్రం ధైర్యం లేదు. ”

**(హఖీఖతుల్ వహి, రూహాని ఖజాయిన్ సంపుటి 22, పుట 348)**

ఇరువురు మహోన్నతులు అనగా హజ్రత్ మసీహ్ మరియు హజ్రత్ సయ్యదినా ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం లలో ఆధ్యాత్మిక శుభములు మరియు లాభముల దృష్ట్యా ఎవరు సజీవులో .....రండి మాతో పోటి పడండి. ఓ యూరప్ మరియు అమెరికాకు చెందిన ఫాద్రీలారా! ఎందుకు అనవసరముగా అల్లరులకు పాల్పడుచున్నారు. నేను ఒక మానవుడినే అని, కోట్లాది ప్రజలలో ప్రాచుర్యంను పొందినవాడినే అనే విషయం కూడ మీకు తెలుసు. రండి మీరు నాతో పోటి పడండి. నాకు మరియు మీకు ఒక సంవత్సర కాలంను వ్యవధిగా నిర్ణయించుకుందాం. ఒకవేళ ఈ మధ్య కాలంలో దేవుని సంకేతాలు, దైవశక్తితో కూడిన భవిష్యవాణులు, మహత్యములు మీ ద్వారా వెలుగులోకి వచ్చినచో మరియు నేను మీకు పోటిగా తక్కువగా ప్రదర్శించినచో మరియమ్మ కుమారుడైన ఏసు దేవుడని నేను విశ్వసించుతాను. కాని ఒకవేళ నాకు తెలిసిన మరియు మీకు తెలియని, నేను విశ్వసించుచున్న సత్యవంతుడైన దేవుడు నాకు మీపై విజయాన్ని అనుగ్రహించి, మీ మతాన్ని ఆకాశ సంకేతరహితముగా నిరూపించినచో మీరుతప్పకుండా ఈ ధర్మంను స్వీకరించవలసి ఉంటుంది.”

**(తర్యాఖుల్ ఖులూబ్, రూహాని ఖజాయిన్ సంపుటి 15, పుట 160)**

ఖుర్ఆన్ మరియు తౌరాత్ మరియు ఇంజీల్ బోధనలను పోల్చుతూ, ఖుర్ఆన్ బోధనల ప్రాధాన్యతను నిరూపించిన తరువాత హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు:

“ తౌరాత్, ఇంజీల్‌లు ఖుర్ఆన్‌తో ఏ విధముగా పోటి పడగలవు?. ఒకవేళ ఖుర్ఆన్ షరీఫ్ యొక్క మొదటి అధ్యాయంతోనే పోటిపడినచో అనగా ఫాతిహా అధ్యాయంతో అది కూడ 7 సూక్తులు ఉన్నటువంటి, క్రమపద్ధతి కల్గిన, పటిష్ట కూర్పు విధానం గల, స్వాభావిక వ్యవస్థ వలన ఈ అధ్యాయంలో వందలాది సత్యాలు మరియు ధార్మిక వాస్తవికతలు, ఆధ్యాత్మిక విజ్ఞతలు పొందుపర్చినటు వంటి ఈ అధ్యాయంకు భిన్నముగా మూసా (అ) గారి ధార్మిక గ్రంథము, లేదా యేసుకు చెందిన కొన్ని ఇంజీల్ ఉల్లేఖనాల ద్వారా నిరూపించుటకు ప్రయత్నించినచో జీవితం మొత్తం ప్రయత్నించిన కూడ ఎలాంటి పలితమును పొందలేరు. ఇది సాధారణమైన మాటలు కావు. నిజానికి వాస్తవం మరియు సత్యంతో కూడినమాటలు. తౌరాత్ మరియు ఇంజీల్ యొక్క వివేక వంతమైన బోధనలకు ఫాతిహా అధ్యాయంతో పోటి పడే శక్తికూడ లేదు. మేము ఏమి చేయాలి?. ఎందుకని తీర్మాణం చేయాలి?. ఫాద్రీలు మా ఏ మాటను కూడ పట్టించు కోవడం లేదు. నిజానికి వారు తమ తౌరాత్ మరియు ఇంజీల్‌లను విజ్ఞత మరియు వివేకములను బోధించు గ్రంథములుగా, ప్రత్యేకమైన దైవసూక్తులుగా ప్రదర్శించుటకు సంపూర్ణమైవిగా భావించినచో మేము ఫాతిహా అధ్యాయంలో పేర్కొన్నట్లుగా ఒకవేళ వారు కూడ సుమారు 70కి పైగా ఉన్నటు వంటి తమ ధార్మిక గ్రంథాలన్నింటి నుండి అయా వాస్తవికతలను, ధర్మశాస్త్ర విజ్ఞతలను, కూర్పు విధానంను, దూరదృష్టి గల వ్యవస్థతో కూడిన వివేకంను మరియు పరిజ్ఞానపు ఆణిముత్యాలను, ప్రత్యేకించబడిన దైవ సూక్తులను చూపించినచో మేము వారికి 500 రూపాయలను బహుమతిగా ఇచ్చెదము. ఒకవేళ ఈ నగదు తక్కువగా అనిపించినచో మా సామర్థ్యం మేరకు వారి కోరిక ప్రకారంగా నగదును పెంచెదము.”

**(సిరాజొద్దీన్ ఈసాయి కే చార్ సవాలోంకే జవాబ్, రూహాని ఖజాయిన్ సంపుటి 12, పుట 360)**

ఉప్పెనలా పొంగుతున్న క్రైస్తవ ధర్మమునకు, దాని అభివృద్ధికి ఒక్కసారిగా అడ్డుకట్ట వేసిన వ్యక్తిని, ఇస్లాం దైవాన్ని సజీవ దైవంగా నిరూపించిన వ్యక్తిని, ఇస్లాం ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను సజీవ ప్రవక్తగా మరియు ఇస్లాం ధర్మగ్రంథమైన ఖుర్ఆన్ కరీంను సజీవ ధర్మగ్రంథముగా నిరూపించిన వ్యక్తిని, మరియు క్రైస్తవుల దేవున్ని, వారి ప్రవక్తను, వారి గ్రంథాన్ని నిర్జీవాలుగా నిరూపించిన వ్యక్తిని క్రైస్తవులు తమ స్వప్రయోజనాల కోసం నిలబెట్టారని మౌల్వీలు చెప్పుకోవడంను చూసినచో చాలా ఆశ్చర్యమేస్తుంది. క్రైస్తవుల నిరాధారమైన సిద్ధాంతాలను బూడిదను చేసి గాలిలో ఎగరవేసిన ఇస్లాం యొక్క ఇంత గొప్ప వీరున్ని క్రైస్తవులు తమతో కలుపుకుంటారా?. ఆంగ్లేయులు మూర్ఖులా? లేకా మౌల్వీలు మూర్ఖులా?. లేకా మౌల్వీలను గ్రుడ్డిగా నమ్ముతు అసత్య కథనాలను వ్రాస్తున్న మున్సిఫ్ పత్రిక సంపాదకుడు మూర్ఖుడా!. పాఠకులే నిర్ణయించుకోవాలి. (తదుపరి సంచికలో)

---

## నమాజ్‌ల ప్రాముఖ్యత మరియు విధానలను గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఉపదేశాల ఆధారంగా హుజూర్ అన్వర్ గారి సూచనలు:

అల్లాహ్ తాలా కృపానుసారం ఇతర ముస్లిం వర్గాలకు చెందిన అనేకులు అహ్మదియ్యత్‌లో ప్రవేశిస్తున్నారు. వారు ఆచరించే కొన్ని విషయాలను జమాఅత్ అహ్మదియ్య అంగీకరించదు. ఎందుకనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనకు ఇటువంటి విషయాలను గూర్చి నేర్పలేదు. మనము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను న్యాయ నిర్ణేతగా, సమన్యాయము చేయువారిగా విశ్వసించిన పిదప వారి సూచనల మేరకే మనము ఆచరించవలెను. ఈ విషయమే మనకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి అనుచరుల ద్వారా కూడ తెలియుచున్నది. ఈ విషయములలోని ఒకటి రఫ యదైన్ (రెండు చేతులు లేపుట) గలదు. అనగా ప్రతి తక్బీర్, ప్రతి కదలిక సమయమున చేతులు లేపి చెవులకు ఆనించుట. ఈ చిన్న చిన్న విషయాలే ముసల్మానులను వర్గములకు ఉప వర్గములుగా విభజించినవి. అంతేగాకా తగువులాడుట వరకు వ్యవహారం చేరుకున్నది. పైగా ఒక వర్గము వారు మరొక వర్గము వారిని అవిశ్వాసులు (కాఫిర్లు) అని ఫత్వాలు కూడా జారి చేసిరి. ఒకవేళ ఒక వర్గమునకు చెందిన వ్యక్తి మరొక వర్గమునకు చెందిన ఇమాం వెనుక జనాజ నమాజ్ సల్పినచో ఆ వ్యక్తి వివాహ బంధం రద్దు అయినట్టుగా కూడ ప్రచారం చేసేవారు. ఇవి కేవలం పూర్వపు వ్యక్తుల దోరణి కాదు, నేడు కూడ ఇలాంటి ఫత్వాలు జారి చేయబడుచున్నవి. కొన్ని రోజుల క్రితం భారతదేశములో ఒక వర్గమునకు చెందిన కొందరు వ్యక్తులు మరొక వర్గమునకు చెందిన వ్యక్తి జనాజ నమాజ్ సల్పగా వారి వివాహ బంధం రద్దు అయినట్లు ఫత్వా జారి చేయబడినది. ఫలితముగా ఆ గ్రామస్తులు లేదా ఆ ప్రాంతము వారు తమ వర్గమునకు చెందిన మౌల్వీ వద్దకు చేరుకొని వరుసలో నిలుచుండి మరల నిఖాను చదువించుకున్నారు. ఈ విధముగా వారు ధర్మమును హేళన చేయుచున్నారు. ధర్మములో పీడనమును కల్గించుచున్నారు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తగాదలన్నింటిని అంతమొందించుటకు వచ్చినారు. కావున వారు ఇట్లు తెల్పిరి: నేను న్యాయ నిర్ణేతను, సమన్యాయము చేయువాడను, కావున మీరు నన్ను అనుసరించుము. ఈ విధముగా

వారు ఆయా సమస్యలకు చక్కని పరిష్కార మార్గములను కూడ చూపిరి. చిన్న చిన్న వ్యత్యాసములు గల అంశాలను ఏ విధముగా అనుసరించినను అవి న్యాయబద్ధమైనవే అని సూచించిరి. అందులో భాగంగానే వారు (అ) రఫ యదైన్ గురించి ఇట్లనిరి:

"ఎవరైనా ఇలా చేసినా చేయకున్నా ఇందులో అభ్యంతరమేమి లేదు. హదీసులలో ఇలా రెండు రకాలుగా ప్రస్తావించబడినది. అంతేగాకా వహబీలు, సున్ని జమాఅత్‌లకు చెందిన వారి నడవడిక ద్వారా కూడా ఈ విషయమే బహిర్గతమవుచున్నది. ఎందుకనగా వారిలో ఒక వర్గము వారు రఫ యదైన్‌ను పాటిస్తారు, మరొక వర్గం వారు పాటించరు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒకప్పుడు రఫ యదైన్ చేసి తరువాత విడిచిపెట్టినారని తెలుస్తున్నది ( అల్ బదర్ ఏప్రిల్ 3, 1903, సంపుటి 2, సంచిక 11, పుట 85). ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు ఈ పద్ధతిని క్రమం తప్పకుండా అనుసరించలేదని కూడ తెలుస్తున్నది. కాని ఒకానొక సందర్భములో వారు (స) పాటించినందున కొందరు ఆ విధానాన్ని అనుసరిస్తారు. ఇది కూడ సమంజసమే. ఇందులో తగువు లాడవలసిన అవసరం ఏమియున్నది. కాని వాస్తవానికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం క్రమం తప్పకుండా పాటించిన విధానాన్ని అనుసరించసాగిరి.

ఈ విషయంలో మనకు ఒక ఉల్లేఖనం కూడ లభిస్తుంది. హజ్రత్ సాహెబ్జాదా మిర్జా బషీర్ అహ్మద్ గారు ఇట్లు వ్రాసిరి: హాఫిజ్ నూర్ ముహమ్మద్ వాస్తవ్యులు ఫైజ్‌లుల్లాహ్ చెక్ గారు లిఖిత పూర్వకంగా నాకు ఇలా తెలియజేసిరి: ఒకసారి మేము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారితో హుజూర్, నమాజ్‌లో ఇమాం వెనుక సూరయే ఫాతిహాను చదవడం, రఫ యదైన్ చేయడం, గట్టిగా ఆమీన్ పలకడం వంటి భిన్నాభిప్రాయాలను గూర్చి ఏమి ఆదేశిస్తున్నారని ప్రశ్నించగా, వారు (అ) ఈ విధానాలు హదీసులో ఉన్నందున తప్పకుండా ఆచరించవలెనని సమాధానం ఇచ్చిరి. ఈ విషయంను గూర్చి హజ్రత్ సాహెబ్జాదా మిర్జా బషీర్ అహ్మద్ గారు మరల ఇట్లు తెల్పిరి: ఇమాం వెనుక సూరయే ఫాతిహా చదవు విషయంలో హుజూర్ గారితో మనకు ఆధారములు లభించును. అనగా సామూహిక నమాజ్ చేస్తున్నప్పుడు ఇమాం వెనుక సూరయే ఫాతిహా చదవడం. కాని రఫ యదైన్ మరియు గట్టిగా ఆమీన్ పలకడంను గూర్చి ఆదేశించినట్లు మనకు ఆధారములు లభించడం లేదు. ఎందుకనగా ఒకవేళ హుజూర్ గారు వాటిని ఆచరించుట తప్పనిసరి అయినచో వారు (అ) కూడ పాటించి ఉండేవారు. కాని అలా ఆచరించినట్లు హుజూర్ గారి ద్వారా ఆధారములు లభించడం లేదు. అనగా వారు (అ) క్రమం తప్పకుండా వాటిని అనుసరించినట్లు మనకు ఆధారములు ఎక్కడా లభించడం లేదు. అంతేగాకా హుజూర్ గారి రోజు వారి ఆచరణ కూడ పై ఆదేశమునకు భిన్నముగా యుండేది. వారు (ర) మరల ఇట్లు వ్రాసిరి: నాకు తెలిసినంత వరకు హాఫిజ్ గారు హుజూర్ గారిని ప్రశ్నించినప్పుడు ఆ ప్రశ్నలో రెండు మూడు అంశాలు ఉన్నాకూడ, హుజూర్ గారు మాత్రం కేవలం మొదటి అంశంను మాత్రమే దృష్టియందుంచుకొని సమాధానం ఇచ్చి యుండవచ్చును. ఏది ఏమైనను వాస్తవము దేవునికే తెలియును.

( సిరాతుల్ మహ్ది సంపుటి1, పుట 564, ఉల్లేఖన సంఖ్య 592)

ఈ విషయంనకు ఆధారం అనగా సూరయే ఫాతిహా చదవడం సమంజసమే గాని, ఇతర అంశాలు సమంజసం కాదని మరొక ఉల్లేఖనం ద్వార కూడ మనకు లభిస్తుంది. దీనిని కూడ సాహెబ్జాదా మిర్జా బషీర్ అహ్మద్ గారే వ్రాసిరి: నాతో మియాఁ అబ్దుల్లాహ్ సన్నోరి గారిట్లు తెలిపిరి. ఆరంభములో నేను చాలా గట్టిగా ఘైర్ ముఖల్లద్‌గా యుంటిని. రఫ యదైన్, గట్టిగా ఆమీన్‌ను ఎంతో పకడ్బందీగా పాటించేవాడిని. హజ్రత్ గారితో భేటి అయిన తరువాత కూడ చాలా కాలము వరకు నేను దీనిని పాటించినాను. చాలా కాలము తరువాత ఒక సారి నేను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం నేతృత్వంలో నమాజ్ చదివిన తరువాత, హుజూర్ గారు చిరునవ్వుతో మియాఁ అబ్దుల్లాహ్ ఇప్పటికి ఈ సున్నత్ చాలా కాలము వరకు పాటించినావని నాతో అనిరి. రఫ యదైన్ వైపు సంజ్ఞ యుండెను. ఆ రోజు నుండి నేను రఫ యదైన్ చేయడం మానివేయడమే కాక గట్టిగా ఆమీన్ అనడంను కూడ విడిచిపెట్టినానని మియాఁ అబ్దుల్లాహ్ గారు తెలిపిరి. మియాఁ అబ్దుల్లాహ్ గారింకా ఇట్లు తెలిపిరి. రఫ యదైన్ చేసినట్లు గట్టిగా ఆమీన్ అన్నట్లు హజ్రత్ గారిని నేనెన్నడు చూడలేదు. బిస్మిల్లాహ్‌ను కూడ గట్టిగా చదివినట్లు వినలేదు. మియాఁ అబ్దుల్లాహ్ గారు చెప్పినట్లే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహసిస్సలాం పద్ధతి యుండెనని వినయడైన నేను తెలుపుచున్నానని మిర్జా బషీర్ అహ్మద్ గారు తెలిపిరి. కాని అహ్మదీయులమైన మనలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కాలములో కూడ, వారి తరువాత కూడ కొనసాగుచున్న పద్ధతి ఏమనగా ఈ విషయములలో ఒకరు మరొకరిని నిందించరు. కొందరు కొద్ది గట్టిగా ఆమీన్ అని అంటారు. కొందరనరు. కొందరు రఫ యదైన్ చేస్తారు. అధికులు చేయరు. ఇప్పుడిప్పుడే క్రొత్తగా వచ్చిన వారు, ఇందుకు అలవాటు పడినవారు తప్ప ఇప్పుడైతే అసలే చేయరు. వారు మెల్ల మెల్లగా విడిచిపెట్టుతారు. మరల వారు (ర) ఇట్లు తెల్పిరి: కొందరు బిస్మిల్లాహ్ ను గట్టిగా చదువుతారు, మరికొందరు చదువరు. ఇవన్నియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఆచరణలే అని హుజూర్ (అ) తెలిపేవారు. కాని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఏ ఆచరణను ఎక్కువగా ఆచరించేవారో ఆ ఆచరణనే హుజూర్ (అ) గారు ఆచరించేవారు. అనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం. (సీరతుల్ మహ్ది సంపుటి1, భాగం 1, పుట 147-148, ఉల్లేఖనం సంఖ్య 154)

నమాజులో చేతులు కట్టుకొని వ్యక్తి నిలబడినప్పుడు అనగా ఖయామ్‌లో ఎక్కడ చేతులు కట్టుకోవలెననే మరో ప్రశ్న కూడ ఉత్పన్నమగును. మౌల్వీ సయ్యద్ ముహమ్మద్ సర్వర్ షాహ్ గారిట్లు నాతో తెలిపినారని హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు వ్రాసిరి. ఒక సారి హజ్రత్ ఖలీఫా అవ్వల్ రజియల్లాహు అన్‌హు గారికి ఒక ఉత్తరము వచ్చినది. కొందరు బొడ్డు క్రింద చేతులు కట్టుకుంటారు. కొందరు మధ్యలో కట్టుకుంటారు. మరికొందరు చాలా పైన చేతులు కట్టుకుంటారు. కనుక నమాజ్ కొరకు నిలబడినప్పుడు అసలు చేతులు ఎక్కడ కట్టుకోవలెనని ఆ ఉత్తరములో వ్రాసియుండెను. బొడ్డు పైన చేతులు కట్టుకునే గురించి ఏదైనా సరియైన హదీసు లభించవచ్చునా అని అందులో అడగబడెను. హజ్రత్ మౌల్వీ గారు ఈ ఉత్తరమును హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు చూపి దీని గురించి లభించే హదీసులు సందేహాస్పదమైనవి, కొందరు వాటిని సరైనవని, మరికొందరు సరైనవి కావని ప్రచారం చేస్తున్నారని, కావున ఇందుకు తగిన సరైన సమాధానం ఇవ్వగలరని వేడుకొనిరి. అందుకు మీరు అన్వేషించండి! తప్పక లభించునని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సమాధానం ఇచ్చిరి. అంతేగాకా తమ విషయంను వివరిస్తూ మరల హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. ఎందుకనగా మా చుట్టు ప్రక్కల మొదటి నుండి హనఫీలు యున్నను బొడ్డు క్రింద చేతులు కట్టుకోవడం నాకు ఇష్టము లేకుండెను. బొడ్డు పైన చేతులు కట్టుకోవాలనే నా స్వభావము ఎల్లప్పుడు నన్ను సూచించేది. మా స్వభావము సూచించిన విషయమును హదీసులో వెతికినచో అందుకు తప్పక ఆధారం లభించునని చాలా సార్లు నాకు అనుభవమైనది. ఆ విషయమును గూర్చి నాకు సరిగా తెలియకున్నను నా స్వభావము చెప్పుచున్న విషయము హదీసులలో అన్వేషించినచో తప్పక లభించును. కనుక మీరు వెతకండి, తప్పక లభించుననిరి. మౌల్వీ సర్వర్ షాహ్ గారిట్లనిరి హుజూర్ గారి సూచన మేరకు మౌల్వీ గారు వెళ్లిరి, కాని ఇంకా అర్ధ గంట గడవక ముందే ఎంతో సంతోషంగా ఒక పుస్తకము చేతిలో పట్టుకొని వచ్చి ఇట్లు తెలిపిరి: హదీసు లభించినది. ఇద్దరు మహామహులు ప్రస్తావించిన హదీస్ అది. అనగా హజ్రత్ అబూబకర్ రజి., హజ్రత్ ఉమర్ రజి. ఇద్దరు ఇందులో ఏకాభిప్రాయముతో యున్నందున ఎలాంటి సందేహము లేదు. మరల ఇట్లు తెల్పిరి: హుజూర్ గారి ప్రోత్సాహం వలనే ఇది సాధ్యమైనది. (అనగా బొడ్డు పైనే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అధికముగా చేతులు కట్టేవారని ఈ హదీసులో పేర్కొనబడినది. )

(సీరతుల్ మహ్ది సంపుటి1, భాగం 1, పుట 92, ఉల్లేఖన సంఖ్య 115)

హజ్రత్ హాజీ గులాం అహ్మద్ గారి ఉల్లేఖనం ప్రకారం ఒక వ్యక్తి హుజూర్ (అ) గారిని నమాజ్‌లో చేతులు ఎక్కడ కట్టుకోవాలని ప్రశ్నించిరి?. ( కొందరు వ్యక్తులు చాలా సుక్ష్మముగా ఆలోచిస్తుంటారు, దానినే చర్చించుకుంటూ కూర్చుంటారు. ఒకచోట వారు (అ) ఈ విషయంను గూర్చి కూలంకుశంగా వివరించిరి. నా దృష్టిలో బొడ్డుపైనే చేతులు కట్టుట సమంజసమనే అభిప్రాయం ఉన్నందున మీరు అన్వేషించినచో తప్పక సమాధానం లభించునని కూడ తెల్పిరి. అయినా కూడ మరొక చోట మరొక వ్యక్తి మరల ఈ ప్రశ్ననే ప్రశ్నించెను. ఇచ్చట సంస్కరణ ముఖ్యము కావున వారిట్లు తెల్పిరి:) బాహ్య ఆచరణ కూడ తప్పనిసరియే. ( నమాజ్‌లో బాహ్య ఆచరణలు కూడ గలవు, వాటిని కూడ తప్పని సరిగా పాటించాలి) కాని నమాజ్‌లో పూర్తి శ్రద్ధను అల్లాహ్ వైపునకు కేంద్రీకరించాలి." ( అస్‌హాబ్ అహ్మద్ , సంపుటి 10, పుట 246, నూతన ఎడిషన్ ఫిఖ్హా మసీహ్ పుట 77). ఈ విషయాలు కూడ చర్చించుకున్నచో మంచిదే కాని నమాజ్ ముఖ్యోద్దేశం అల్లాహ్

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక

Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA

POSTAL REG NO GDP-38/2023-2025, Vol. 8. Thursday, 19 - OCT - 2023 Issue No. 42

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)

వైపు పూర్తి శ్రద్ధను కనబర్చడం.

అత్తహియ్యాత్ సమయములో 'సబాబ' వ్రేలు (చూపుడు వ్రేలు) ను ఎందుకు లేపుతారని మరల ఒక వ్యక్తి ప్రశ్నించెను. బదులుగా వారిట్లనిరి. మూర్ఖత్వ కాలములో ప్రజలు దూషించుటకు ఈ వ్రేలును లేపేవారు. అందుకే దాని పేరు 'సబాబ' అని పడిపోయినది. అనగా దూషించే వ్రేలు. అల్లాహ్ తఆలా అరబ్‌ను సంస్కరించెను. ఆ అలవాటును తొలగించి దేవుడు ఒక్కడు, సాటి లేనివాడని చెప్పేటప్పుడు ఈ వ్రేలును లేపవలెనని చెప్పెను. తద్వారా ఆ ఆరోపణ తొలగిపోవును. అనగా దూషించే వ్రేలు అని నామకరణం చేయబడిన ఆ వ్రేలు సాక్ష్యమిచ్చు వ్రేలుగా మారిపోయెను. ఇదే విధముగా అరబ్బులు ఐదు పూటలు మద్యము సేవించేవారు. అందుకు బదులుగా ఐదు నమాజులను విధించెను.

( అల్ బదర్ ఫిబ్రవరి 20, 1903 సంపుటి 2, సంచిక 9, పుట 66)

అనంతరం రుకూ, సజ్దాహ్‌లో ఖుర్‌ఆన్ దుఆలు చదువుట గురించి ప్రశ్న తలెత్తెను. రుకూ, సజ్దాహ్‌లో ఖుర్‌ఆన్ దుఆలను చదువుట గురించి తెలుపగలరని మౌల్వీ అబ్దుల్ ఖాదిర్ లుధ్యాన్వీ గారు అడిగిరి. వారిట్లనిరి. సజ్దాహ్, రుకూ వినయ స్థితులు. అల్లాహ్ తఆలా వాక్యము గొప్పదనమును ఆశించును. ఇంతేకాక రుకు లేదా సజ్దాహ్‌లో ఖుర్‌ఆన్ దుఆలను ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చదివినట్లు హదీసులలో కూడ ఎక్కడా రుజువు కాలేదు.

( అల్ హకం, ఏప్రిల్ 24, 1903, సంపుటి7, సంచిక 18, పుట 11)

హజ్రత్ సాహెబ్జాదా మిర్జా బషీర్ అహ్మద్ గారు ఈ విషయమును గూర్చి ఇట్లు తెల్పిరి: మియాం ఖైరొద్దీన్ సక్వాని గారు వ్రాతపూర్వకముగా నాకు ఇట్లు తెలియపర్చిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒకమారు ఇట్లు తెల్పిరి: నమాజ్‌లో అధికముగా దుఆలు చేయవలెను. తమ మాతృ భాషలో కూడ దుఆలు చేయవలెను. కాని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పఠించిన దుఆలను మాత్రం యధావిధిగా పఠించవలెను. ఉదా॥ రుకూలో సుబహాన రబ్బి యల్ అజీం, సజ్దాలో సుబహాన రబ్బి యల్ ఆలాను పఠించి ఆ తరువాత మీ మాతృ భాషలో దుఆలు చేసుకోవచ్చును. కాని గుర్తుంచుకోవలసిన మరో విషయం ఏమిటనగా రుకూ మరియు సజ్దా సమయంలో పవిత్ర ఖుర్‌ఆన్‌లో పేర్కొనిన దుఆలను చదువకూడదు. ఎందుకనగా పవిత్ర ఖుర్‌ఆన్ అల్లాహ్ తాలా వాక్యములతో కూడినది. ఎంతో వైభవోపేతమైనది. కాని రుకూ మరియు సజ్దా విధేయతను ప్రదర్శించు అధమ స్థానములు. అందుకే పవిత్ర ఖుర్‌ఆన్ వైభవంను కాపాడవలెను.
(సీరతుల్ మహ్దీ సంపుటి 2, భాగం 4, పుట 166–167 ఉల్లేఖన సంఖ్య 1243)

సజ్దా విధేయతను ప్రదర్శించు అధమ స్థానమైనప్పుడు, ఆ సమయంలో దుఆలు అధికముగా చేసినచో స్వీకరించబడుతాయి. అలాంటి సజ్దాలో పవిత్ర ఖుర్‌ఆన్ దుఆలు ఎందుకు పఠించకూడదని ఒక వ్యక్తి ఒక సందర్భమున రెండవ ఖలీఫా గారిని ప్రశ్నించగా, అందుకు రెండవ ఖలీఫా గారు మొదట నేను కూడ సజ్దాలో పవిత్ర ఖుర్‌ఆన్ దుఆలు చదువవలెననే ఆలోచనను కల్గి యున్నాను, కాని ఆ తరువాత కాలంలో సజ్దా విధేయతతో కూడిన స్థానము కావున ఉన్నతమైన స్థాయి గల పవిత్ర ఖుర్‌ఆన్ దుఆలను ఆ సమయంలో చదువడం సమంజసం కాదనే ఒక ఆధారం లభించిన పిదప నేను నా ఆలోచనలను మార్చుకున్నానని, అదే విధముగా మసకనద్ అహ్మద్ బిన్ హంబల్‌లో కూడ ఇందుకు ఒక హదీసు ఆధారముగా లభించినదని సమాధానం ఇచ్చిరి. మరల వారు (ర) ఇట్లు తెల్పిరి: ఒకవేళ నా ఆలోచనలకు ప్రతికూలముగా ఆధారములు లభించకున్నను ఏ ఆధారమునైతే చూపుతూ ఆ వ్యక్తి సజ్దా సమయంలో పవిత్ర ఖుర్‌ఆన్ దుఆలు ఎందుకు చదువకూడదని ప్రశ్నించినాడో, ఆ ప్రశ్నకు నేను ఎన్నడు కూడ సజ్దాలో ఖుర్‌ఆన్‌లో దుఆలు చదువచ్చునని అనుమతిని ఇచ్చేవాడిని కాదు. మరల వారు ఇట్లు తెల్పిరి: ఈ అభిమతం ఇమాం మాలిక్ గారు కూడ కల్గి యుండిరి. దానిని వివరిస్తూ హుజూర్ (ర) మరల ఇట్లు తెల్పిరి: సముద్రపు జీవములన్నియు భుజించుట ధర్మ సమ్మతమైనవి. ఒకానొక సందర్భములో ఒక వ్యక్తి వచ్చి ఇమాం గారిని సముద్రములో పందులు కూడ ఉంటాయి కదా?, వాటిని కూడ తినవచ్చునా? అని ప్రశ్నించెను. అందుకు ఇమాం గారు సముద్రపు జీవరాశులన్నియు భుజించవచ్చును కాని సముద్రపు పందులు మాత్రం ధర్మ సమ్మతమైనవి కావు. అయినా కూడ ఆ వ్యక్తి పదే పదే ఆదే ప్రశ్నను ప్రశ్నించ సాగెను. అందుకు ఇమాం గారు సముద్రపు జీవరాశులన్నియు సమ్మతమైనవే కాని సముద్రపు పందులు మాత్రం సమ్మతమైనవి కావని నేను సమాధానం ఇచ్చెదనని తెలుపసాగెను. రెండవ ఖలీఫా గారు మరల ఇట్లనిరి, నేను కూడ పై విధముగానే సమాధానం ఇచ్చెదను. సజ్దా విధేయతతో కూడిన స్థానమే అయినా కూడా పవిత్ర ఖుర్‌ఆన్ దుఆలు సజ్దాలో చదువకూడదు. దుఆ మానవున్ని క్రిందివైపుకు తీసుకవెళ్ళుతుంది. కాని పవిత్ర ఖుర్‌ఆన్ మాత్రం మానవున్ని ఉన్నత స్థాయికి చేర్చుతుంది. అందుకే సజ్దా సమయంలో పవిత్ర ఖుర్‌ఆన్ దుఆలు చదువకూడదు. మనకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ద్వారా ఒక విషయం తెలిసినప్పుడు, అది మనకు అర్థం కాకపోయినను దానికి భిన్నముగా ఆచరించడం మంచిది కాదు. మనకు ఆదేశించిన విధముగా మనము ఆచరించవలెను.

(అల్ ఫజల్ ఏప్రిల్ 1944, పుట 1–2 సంపుటి 32, సంఖ్య 83)

కొందరు వచ్చి రుకూలో పాల్గొంటారు, వారు రకూలో చేరినచో అతని రకాతు పూర్తి అయినట్లా కానట్లా అని ప్రశ్నించెను. రుకూలో పాల్గొన్నచో రకాతు పూర్తి అవుతుందని సాధారణముగా బాల్యములోనే పిల్లలకు నచ్చజెపడం జరుగుతుంది. ఈ విషయంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ముందుగా ఇతర మౌల్వీల అభిమతంను గూర్చి అడిగి తెలుసుకొనిరి. ఇస్లాం ధర్మములో ఉన్న అనేక వర్గాలలో ఉన్న అభిప్రాయాలను తెలుసుకున్నాక, హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. ఫాతిహా అధ్యాయము చదవనిదే నమాజ్ పూర్తి కాదని మా విశ్వాసము. వ్యక్తి ఇమామ్ వెనుక యున్నను లేదా వ్యక్తిగతంగా అయినను ఫాతిహా అధ్యాయము చదవవలెను. ఇమామ్ నిదానంగా చదువవలెను. తద్వారా వెనుక యున్న వ్యక్తి వినవచ్చును, చదవవచ్చును.( ఇమాంను గూర్చి సూచనలు ఇస్తున్నారు) లేదా ప్రతి సూక్తి తరువాత వెనుకయున్న వ్యక్తి చదివేంత సమయము ఇమామ్ ఆగవలెను. ఏది ఏమైనప్పటికి వెనుక యున్న వ్యక్తికి విని చదివేంత గడువు ఇవ్వవలెను. ఫాతిహా అధ్యాయము చదువుట తప్పనిసరి. ఎందుకనగా అది గ్రంథమునకు తల్లి వంటిది. ఒక వ్యక్తి వచ్చి ముందుగానే చేరాలని పూర్తిగా ప్రయత్నించినను రుకు కంటె ముందు రాలేక రుకులో చేరినను అతను ఫాతిహా అధ్యాయము పొందకున్నను అతని రకాతు పూర్తి అయినట్లే. ఎందుకనగా రుకు పొందిన వ్యక్తి రకాతు పూర్తి అయినదని హదీసులో గలదు. సమస్యలు రెండు విధాలుగా యుండును. ఒక చోట హజ్రత్ రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం నమాజ్‌లో సూరయే ఫాతిహా పఠించుము. ఎందుకనగా అది గ్రంథమునకు తల్లి వంటిది. వాస్తవమైన నమాజ్ సూర ఫాతిహానే అని ప్రోత్సహించిరి. కాని ఒక వ్యక్తి తనవంతుగా త్వరగా నమాజ్‌లో పాల్గొనుటకు ప్రయత్నించినను రుకూలో వచ్చి చేరినచో, ధర్మము సౌకర్యములు, సౌలభ్యములపై స్థాపించబడి యున్నది. మరో వైపు హజ్రత్ రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ధర్మ సౌకర్యము, సౌలభ్యము వలన అతడు సూరయే ఫాతిహా పఠించకున్నను అతని రకాత్ పూర్తి గావించబడినది. అంతేగాకా ఆలస్యముగా వచ్చినందున సౌకర్యము నుండి ప్రయోజనము పొందవచ్చును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి: అల్లాహ్ తాలా నా హృదయమును ఏ విధముగా తయారు చేసినాడనగా, ధర్మ సమ్మతం కాని ఏదేని విషయం ఎదురైనచో నా హృదయం నిలిచిపోతుంది. ఆ పని చేయుటకు నా మనస్సు అంగీకరించదు. అంతేగాకా విపులీకరించిన విషయం ఏమిటనగా ఒక వ్యక్తి మూడవ భాగంను పూర్తి చేసినప్పుడు, ఏదో ఒక కారణం వలన ఒక భాగం మిగిలిపోయినందున అందులో తప్పు ఏమియు లేదు. సౌకర్యము నుండి ప్రయోజనం పొందవచ్చును. కాని ఉద్దేశపూర్వకముగా ఆలస్యము చేసి జమాఅత్‌లో చేరిన వ్యక్తి నమాజే వృథా అయిపోవును.

(అల్ హకం, ఫిబ్రవరి 24, 1901, పుట 9, సంపుటి 5, సంచిక 7)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz